

# సూర్య

www.suryaa.com

ఏలూరు జిల్లా పశ్చిమ గోదావరి జిల్లా

బుధవారం,17 సెప్టెంబర్ 2025

8 పేజీలు


## జిల్లా కలెక్టర్ల సదస్సులో

# ఉమ్మడి ప.గో.జిల్లా ఉన్నతాధికారులు

**విజయవాడ/ఏలూరు,ఉమ్మడిప.గో.జిల్లా సూర్యబ్యూరో :** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అధ్యక్షతన మంగళ వారం రెండవ రోజు విజయవాడలో నిర్వహించిన కలెక్టర్ల సమావేశంలో ఉమ్మడి పశ్చిమగోదావరిజిల్లా కలెక్టర్లు,ఎస్పిలు పాల్గొన్నారు. ఏలూరు జిల్లా కలెక్టర్ కె.వెట్రీసెల్వి,ఏలూరు జిల్లా ఎస్పి కె ప్రతాప్ శివ కిషోర్ పాల్గొన్నారు.అదేవిధంగా పశ్చిమ గోదావరి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, జిల్లా ఎస్పీ అద్నాన్ నయీంఅస్మి సమావేశంలో పాల్గొన్నారు.





# ప్లాస్టిక్ రహిత జిల్లాగా ఏలూరు

### – సిఎం చంద్రబాబునాయుడుకు వివరించిన కలెక్టర్ వెట్రిసెల్వి



**ఏలూరు,మేజర్‌న్యూస్ :** ఏలూరు జిల్లాను ప్లాస్టిక్ రహిత జిల్లాగా రూపొందించే దిశగా కృషి చేస్తున్నామని జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు తెలిపారు. మంగళ వారం ఏపి సచివాలయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగిన జిల్లా కలెక్టర్ల రెండవ రోజు సదస్సులో జిల్లాలో ప్లాస్టిక్‌వినియోగం నియం త్రణపై తీసుకుంటున్న చర్యలను కలెక్టర్ వెట్రిసెల్వి ముఖ్యమంత్రికి వివరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ సింగల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువులు రీసైక్లింగ్ కాకుండా ఉండేలా ప్లాస్టిక్ స్లట్టర్ యంత్రాలను నియోజకవర్గానికి ఒక యూనిట్ ను అందించాలని, అటువంటి యూనిట్లు ఏర్పాటుచేసే ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు ప్రోత్సాహకాలు అందించాలని కోరారు. అదేవిధం గా రోడ్లపై పడవేసే కొబ్బరి బొండాలు,కొబ్బరి వ్యర్ధాలను ఉద్యానవన పంటలలో ఎరువులు, తదితరాలకు వినియోగానికి అవసరమైన తయారీ యూనిట్లు ఏర్పాటుకు ప్రోత్సహించాలని కోరారు.ఈ అంశంపై స్వచంద్ర మిషన్ అధికారులు స్పందిస్తూ కొబ్బరి వ్యర్ధాల పునర్వినియోగం యూనిట్ల ఏర్పాటుపై తిరుపతిలో పారిశ్రామిక వేత్తలు ముందు వచ్చారని,

- తరువాయి 2లో..

## దానగూడెం దళితులపై

# దాడి కేసులో ప్రధాన నిందితుడు అరెస్ట్



### – డి.ఎస్.పి శ్రావణ కుమార్ సమక్షంలో లొంగిపోయిన జనసేన నేత కొల్లి బాబి

**ఏలూరు/కైకలూరు,మేజర్‌న్యూస్ :** సంచలనం సృష్టించిన దానగుడెం మాలలపై అమానుషంగా ఒక పథకం ప్రకారం మారణాయుధాలతో దాడి చేసిన ఘటనకు ప్రధాన కారకుడు జనసేన నేత కొల్లి బాబి ఎట్టకేలకు పోలీసులు సమక్షంలో లొంగిపోయాడు. కైకలూరులోని ఘటనకు కారణమైన ప్రధాన నిందితుడు జనసేన నాయకుడు కొల్లి వరప్రసాద్ (బాబి) చట్టం ముందు అందరూ సమానమేనని ఎవరైనా ఎలాంటి వారైనా చట్టప్రకారం చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ శివ కిషోర్ డి.ఎస్.పి శ్రావణ్ కుమార్ రుజువు చేశారు. బాబి పేరు సోషల్ మీడియా లో హల్చల్ చేస్తుంది. ఎన్నో కీలకమైన ఆధారాలు చెక్కు బౌన్స్ కేసులు వివిధ కేసులు ఆధారాలు సేకరించిన తరువాత పోలీసులు అదుపులోనికి తీసుకున్నారు. బాబిపై సెక్షన్ సిఆర్‌నెంబర్89/2025 యు/ఎస్. 126(2),109,115(2),118(1),74,79 ఆర్/డబ్ల్యు 3(5) బిఎన్ఎస్ అండ్‌సెక్షన్3(1)(ఆర్), 3(1)(ఎస్)ఎస్సి, ఎస్సీ,ఎస్టీ యాక్ట్ టౌన్ పోలీస్ స్టేషన్లో నమోదు చేశారు. దానగుడెం గ్రామం పైయేద్దు అజయ్( తండ్రి)శ్రీను, (19) ఇచ్చిన

- తరువాయి 2లో..

## 17 నుండి వచ్చే నెల 16 వరకు 8వ రాష్ట్రీయ పోషణ మాసం



**భీమవరం,మేజర్‌న్యూస్:** ఆరోగ్యవంతమైన మహిళ, శక్తివంతమైన కుటుంబానికి బలమైన పునాదిగా ఉంటుందని, జిల్లాలో పోషణ మాసోత్సవాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. పోషణ మాసోత్సవంలో పిల్లలకు సంబంధించిన వివిధ అంశాలపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. స్థూల కాయం నివారణ, బాల్య దశ సంరక్షణ ,విద్య, శిశు ,చిన్నపిల్లల ఆహారపు

- తరువాయి 2లో..





# ఏఎంసీ కొత్త పాలక మండలి రైతుల అభివృద్ధికి కృషి చేయాలి

### – వైసీపీ అసత్య ప్రచారాలను నమ్మొద్దు : కేంద్ర మంత్రి శ్రీనివాస్ వర్మ

**భీమవరం,మేజర్‌న్యూస్ :** భీమవరం వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతనపాలకమండలి ప్రమాణ స్వీకార కార్యక్రమం ఏఎంసీ ప్రాంగణంలో మంగళ వారం ఘనంగా జరిగింది. సభాధ్యక్షులుగా ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు చైర్పర్సన్ కలిదిండి సుజాత రామచంద్రరాజు, వైస్ చైర్మన్ బండి రమేష్ కుమార్, మరో 13మంది డైరెక్టర్లకు ప్రమాణ స్వీకారం చేయించారు.ముఖ్య అతిథిగా పాల్గొన్న కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస్ వర్మ మాట్లాడుతూ 'వైసీపీ చేస్తున్న అసత్య ప్రచారాలను నమ్మొద్దు. భీమవరం ఏఎంసీ కొత్త పాలక మండలి రైతుల అభివృద్ధికి కృషి చేయాలి. ఎన్డీఏ ప్రభుత్వం అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రైతుల ఖాతాలలో నేరుగా నిధులు జమ చేస్తోంది" అని స్పష్టం చేశారు.రాష్ట్ర జలవనురుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ ఎన్డీఏ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చుతోందని,యూరియా కొరత ఏర్పడిందంటూ వైసీపీఅవాస్తవాలుప్రచారం చేస్తోందని విమర్శించారు. గత వైసిపి ప్రభుత్వం వ్యవసాయ ఇన్సూరెన్స్ డబ్బులను

- తరువాయి 2లో..

## మత సామరస్యానికి విఘాతం కల్పిస్తే చర్యలు

### : ఆర్డిఓ,డి.ఎస్.పి



**నరసాపురం రూరల్, మేజర్‌న్యూస్ :** మండలంలోని మల్లవరం పెదలంక గ్రామంలో ఇటీవల వినాయక చవితి సందర్భంగా రెండు సామాజిక వర్గాల మధ్య ఏర్పడిన వివాదానికికారణమైనస్థలాన్నిఅధికారులు పరిశీలించారు. మంగళవారం ఆర్డిఓ దాసిరాజు, డీఎస్పీ డాక్టర్ శ్రీవేద పెదలంక వంటకాలువగొట్టిన ఉన్న అంబేద్కర్ విగ్రహం,రావి చెట్టు ప్రదేశాలను పరిశీలించారు. అనంతరం ఇరు సామాజిక వర్గాలకు చెందిన వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు.గ్రామంలో మత సామరస్యానికి విఘాతం కలిగిస్తేఎంతటి వారిపైనైనా కఠిన చర్యలు తీసుకుంటామని

- తరువాయి 2లో..

# బొర్రా చలమయ్య జన్మదిన వేడుకల సందర్భంగా పేదలకు అన్నదానం





**కైకలూరు,మేజర్ న్యూస్ :** టిడిపి నాయకులు,లిటిల్ ఫ్లవర్ స్కూల్స్ అధినేత బొర్రా చలమయ్య జన్మదిన వేడుకలు మంగళవారం పట్టణంలో నియోజకవర్గ గౌడ సంక్షేమ సంఘం అధ్యక్షులు పోలగాని నాగరాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. చలమయ్య పుట్టినరోజు సందర్భంగా కైకలూరు ప్రభుత్వ ఆసుపత్రి నందు పేదలకు అన్నదానం తోపాటు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న పేషెంట్లకు రాష్ట్ర గౌడ సంఘ నాయకులు పరాసా ఏడుకొండలు,కట్టా వీర రాఘవులు, జిల్లా అధ్యక్షులు పరసా వీర్రాజు రొట్టెలు, పండ్లు పంపిణీ చేశారు.అనంతరం పట్టణంలోని ఎస్టీ కాలనీ నందు నివసిస్తున్న పేదలకు,అంగన్వాడిలోని చిన్నారులకు రొట్టెలు,పండ్లు అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బొర్రా చలమయ్య పుట్టినరోజున ప్రజలకు అందుబాటు లో లేకపోయినా ఆయన పేరు మీద పలు సేవా కార్యక్రమాలు చేయడం ఆనందంగా ఉందన్నారు. ఎంతోమంది విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పి రాజకీయంలో తనకంటూ ఒక పేరు సంపాదించుకున్న నేత చలమయ్య అని ప్రశంసించారు. ప్రధమంగా మండవల్లి మండలం లోకుమూడి దత్తాశ్రమం నందు కేక్ కట్ చేసి చలమయ్యకు వీడియో కాల్ ద్వారా అభిమానులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో గౌడ సంఘ నేతలు తదితరులు పాల్గొన్నారు.

# మత సామరస్యానికి విఘాతం కల్పిస్తే చర్యలు

మొదటిపేజీ తరువాయి

హెచ్చరించారు. సమస్య జటిలం కాకుండా సానుకూలంగా పరిష్కరించేందుకు కృషి చేస్తామని ఇరు సామాజిక వర్గాలు ఐక్యంగా సోదర భావంతో ముందుకు సాగాలన్నారు.ఈకార్యక్రమంలో తాసిల్దార్ ఐవివి సత్య నారాయణ, మొగల్తూరు ఎస్సై జి.వాసు పాల్గొన్నారు.

# అత్యవసర సేవల గురించి విద్యార్థులకు అవగాహన

– మహిళల సంరక్షపై పోలీసుల భద్రతా చర్యలు



**కైకలూరు,మేజర్ న్యూస్,** కైకలూరు టౌన్ మహిళా భద్రత, సైబర్ నేరాలు, రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. డీఎస్పీ డి శ్రావణ్ కుమార్ ఆదేశాల మేరకు టౌన్ సీఐ కె.కృష్ణ ఆధ్వర్యములో ఎస్ఐఆర్ శ్రీనివాస్ తమ సిబ్బందితో కలిసి కైకలూరు టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని, పాఠశాలలో విస్తృతమైన అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళలపై జరిగే నేరాలు (క్రైమ్ అగైనెస్ట్ విమెన్), సైబర్ నేరాలు,డయల్ 112 అత్యవసర సేవ గురించి విద్యార్థులు వివరించారు. మహిళలు తమను తాము రక్షించుకోవడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలు, గుడ్ టచ్ బ్యాడ్ టచింగ్, హింస, వేధింపులు వంటి వాటిపై అవగాహన కల్పించారు. ఏవైనా సమస్యలు ఎదురైనప్పుడు వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలని కోరారు. ఆన్ లైన్ మోసాలు, సోషల్ మీడియా ద్వారా జరిగే నేరాలు, వ్యక్తిగత సమాచారం దొంగిలించడం వంటి సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. తెలియని లింకులు క్లిక్ చేయవద్దని, వ్యక్తిగత వివరాలు పంచుకోవద్దని అన్నారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించడం వల్ల ప్రమాదాలను నివారించవచ్చని అత్యవసర సమయాలలో ప్రజలు డయల్ 112 కు ఫోన్ చేసి తక్షణ పోలీసు సహాయాన్ని పొందవచ్చని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులకు ముఖ్యంగా యువతలో నేరాల పట్ల, భద్రత పట్ల అవగాహన పెంచడానికి ఎంతగానో ఉపయోగపడుతుందని శక్తి దళం సభ్యులు వివిధ ప్రాంతాల్లో గస్తీ తిరిగి ఎటువంటి ఆకతాయిలు వేధింపులకు పాల్పడ కుండా గస్తీ లు నిర్వహిస్తారు.

# కొత్త మెడికల్ కాలేజీ ఎక్కడ పూర్తి చేశారో నిరూపించాలి





– వైసిపి నేతలకు ఎమ్మెల్యే బడేటి చంటి సవాల్

**ఏలూరు,మేజర్ న్యూస్ :** ఏలూరులో కొత్త మెడికల్ కాలేజీ నిర్మాణం పూర్తి చేశామని వైసిపి నేతలు కేకులు కట్ చేయగా ఎక్కడ పూర్తి చేశారో నిరూపించాలని ప్రతి సవాల్ చేసిన ఎమ్మెల్యే బడేటి చంటి. మంగళవారం ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్మాణంలో ఉన్న కొత్త మెడికల్ కాలేజీ పనులను పరిశీలించారు. మెడికల్ కాలేజీ నిర్మాణంపై బహిరంగ చర్చకు రావాలని వైసిపి నేతలకు సవాల్ విసిరిన ఎమ్మెల్యే బడేటి చంటి. ప్రజలకు అసత్యాలు ప్రచారం చేస్తే భవిష్యత్తులో గతంలో వచ్చిన 11 సీట్లు కూడా రావు అనే విషయాన్ని గుర్తుంచుకోవాలని అన్నారు. ప్రస్తుతం నిర్మాణంలో ఉన్నదే అసలు మెడికల్ కళాశాల అని,ఈ నిర్మాణం సైతం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నే జరిగిందని ఎమ్మెల్యే బడేటి ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని కళాశాల నిర్మాణాన్ని వేగవంతంగా రాష్ట్ర ప్రభుత్వం చేపడుతుంది వైసీపీ నేతలు చదువుకున్న అజ్ఞానులు వలె వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## దానగూడెం దళితులపై దాడి కేసులో ప్రధాన నిందితుడు అరెస్ట్

మొదటిపేజీ తరువాయి

ఫిర్యాదు ఆధారంగా ఏ7) ముద్దాయి. కొల్లి వీరవేంకట సత్య వర ప్రసాద్( బాబి) తండ్రి రాంబాబు (34) కైకలూరు మండలం కొల్లేటికోట, గ్రామం జిల్లా ఎస్పీ ఆదేశాలు మేరకు, డి.ఎస్.పి శ్రావణ్ కుమార్ దర్యాప్తు చేసి ఇప్పటికే తొమ్మిది మంది ముద్దాయిలను అరెస్టు చేసి రిమాండుకు తరలించగా మంగళవారం ఏలూరు డి.ఎస్.పి ఆఫీస్ నందు శ్రావణ్ కుమార్ సమక్షంలో బాబి లొంగిపోయారు. అనంతరం డి.ఎస్.పి అతడిని అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరిచారు. ఈ సందర్భంగా మీడియా సమావేశంలో కైకలూరు టౌన్ సీఐ కృష్ణ డి.ఎస్.పి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలో 144 సెక్షన్ అమల్లో ఉన్నది.శాంతి భద్రతలు రిత్యా కైకలూరు లో గుంపులు గుంపులుగా ఉండరాదు అని అదేవిదంగా బయట వ్యక్తులు ముందుస్తు అనుమతి లేకుండా కైకలూరు టౌన్ లో సభలు, ర్యాలీలు సమావేశాలు నిర్వహించినట్లు అయితే వారి పై చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. అదేవిధంగా ఈ విషయంపై సోషల్ మీడియా ద్వారా అసత్య ప్రచారాలను ప్రచారం చేసే వాళ్లపై కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## ప్లాస్టిక్ రహిత జిల్లాగా ఏలూరు

మొదటిపేజీ తరువాయి

త్వరలో రాష్ట్రంలో ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామన్నారు. స్వచ్ఛ భారత్ మిషన్ గ్రామీణ పథకంలో ప్లాస్టిక్ ష్రెడ్డర్ యంత్రాలను రాష్ట్రంలోని 210 మండల కేంద్రాలలో యూనిట్లు ఘన వ్యర్థాల నిర్వహణ కేంద్రాల వద్ద రానున్న మూడు నెలలలో ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు.

## 17 నుండి వచ్చే నెల 16 వరకు 8వ రాష్ట్రీయ పోషణ మాసం

మొదటిపేజీ తరువాయి

అలవాట్లు, పిల్లల సంరక్షణలో పురుషుల భాగస్వామ్యం, తదితర అంశాలపై సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 16 వరకు ఒక నెల రోజులు పాటు అవగాహన కార్యక్రమాలు జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఊబకాయం అనేది సాధారణ ప్రమాదకరంగా మారిందన్నారు. దీనిలో బాల్య ఊబకాయం అనేది తీవ్ర సమస్య అని, కేవలంకొద్దిసంవత్సరాల్లోనే ఉబకాయమున్న పాఠశాల వయస్సు పిల్లల సంఖ్య పదిరెట్లు పెరిగిందన్నారు. పిల్లలలో మంచి ఆహారపు అలవాట్లను ప్రోత్సహించాలని,పిల్లలను జంక్ ఫుడ్స్‌కు దూరంగా ఉంచాలని, ఆరోగ్యకరమైన అల్పాహారం అలవాటు చేయాలని, పిల్లలను అతిగా తిననివ్వ వద్దని, తినేటప్పుడు సెల్ ఫోన్లు, టీవీలకు దూరంగా ఉంచాలని, శారీరక శ్రమ అలవాటు చేయాలని తెలిపారు.

## ఏఎంసీ కొత్త పాలక మండలి రైతుల అభివృద్ధికి కృషి చేయాలి

మొదటిపేజీ తరువాయి

కట్టడం మరిచిపోయి రైతులను పట్టించుకోలేదని అందుకే ప్రజలు కూడా వైసీపీకి ఓటు వేయడం మరిచిపోయి తగిన గుణపాఠం చెప్పారని అన్నారు. ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు రైతులకు ఉపయోగకరమైన కొత్త వ్యవసాయ విధానాలను అమలు చేయాలని కొత్త కమిటీని కోరారు.టిడిపి నేత తోట సీతారామలక్ష్మి మాట్లాడుతూ ‘భీమవరం ఏఎంసీ చైర్పర్సన్‌గా తొలిసారి మహిళగా బాధ్యతలు స్వీకరించిన కలిదిండి సుజాత వ్యవసాయ కుటుంబం నుంచి రావడంతో రైతుల సమస్యలు బాగా తెలుసు అని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు పాక వెంకట సత్యనారాయణ,ఎమ్మెల్సీ పేరబత్తుల రాజశేఖరం, ఆచంట ఎమ్మెల్యే పితాని సత్య నారాయణ, టిడిపి–బిజెపి–జనసేన నాయకులు, వివిధ కార్పొరేషన్ చైర్మన్లు, పెద్ద ఎత్తున పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు. కొత్త ఏఎంసీ పాలక మండలి రైతుల అవసరాలకు అనుగుణంగా సేవలందించాలనే లక్ష్యంతో ముందుకు వెళుతుందని నూతన ఏఎంసీ చైర్పర్సన్ కలిదిండి సుజాత రామచంద్రరాజు, వైస్ చైర్మన్ బండి రమేష్ కుమార్ అన్నారు.

# విద్యార్థులు నాయకత్వ లక్షణలు పెంపొందించుకోవాలి






**ఏలూరు,మేజర్ న్యూస్ :** స్థానిక సెయింట్ థెరీసా మహిళా స్వయంప్రతిపత్తి కళాశాలలో ఈ నెల 15,16 తేదీలలో నిర్వహించిన నాయకత్వ శిక్షణ శిబిర ప్రారంభ సమావేశంలో కళాశాల సుపీరియర్ అండ్ కరస్పాండెంట్ మదర్ ఎర్నస్టైన్ ఫెర్నాండేస్ ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మంచి నాయకుడు కేవలం ఆదేశాలు ఇవ్వడమే కాకుండా తన బృంద సభ్యుల అభివృద్ధికి కృషి చేస్తారని అన్నారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సిస్టర్ మెర్సీ మాట్లాడుతూ నాయకత్వ శిబిరం ప్రాముఖ్యతను,ఆవశ్యకతను తెలియజేశారు.ఈ శిక్షణ ద్వారా విద్యార్థులు సమస్య పరిష్కారం, కమ్యూనికేషన్,సాహస కార్యకలాపాలు, సృజనాత్మకత వంటి వాటిపై దృష్టి సారించాలని పిలుపు నిచ్చారు. కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ సిస్టర్ సునీల రాణి మాట్లాడుతూ విద్యార్థులకు నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవడానికి ఇది ఒక అరుదైన అవకాశమని, దీనిని సక్రమంగా ఉపయోగించుకోవాలని సూచించారు. ముంబైలోని ఫోరమ్ ఆఫ్ ఫ్రీ ఎంటర్ప్రైజెస్‌కి చెందిన రిసోర్స్ పర్సన్స్ సచిన్ కామత్,క్లారిసా జతన్నాలు విద్యార్థినులకు రెండు రోజుల శిక్షణ శిబిరంలో టైం మేనేజ్మెంట్,గోల్ సెట్టింగ్, పాజిటివ్ థింకింగ్,సంభాషణ చతుర్యం,వ్యక్తిత్వ వికాసం వంటి అంశాలలో శిక్షణ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో వివిధ కళాశాలలకు చెందిన సుమారు 80 మంది విద్యార్థులు మరియు సాంఘిక శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ పి.రత్న మేరీ,అధ్యాపకులు జోసఫిన్,అనూష,భాగ్య, సంజీవరావు,బాబురావులు పాల్గొన్నారు.

# మెడికల్ కాలేజీకి నిధులు మంజూరు చేసి ప్రభుత్వ రంగంలో ప్రారంభించాలి



**పాలకొల్లు ,మేజర్ న్యూస్:** మండలం దగ్గులూరులో నిర్మాణం అవుతున్న మెడికల్ కాలేజీకి నిధులు మంజూరు చేసి వెంటనే ప్రభుత్వ రంగంలో పని ప్రారంభించాలని సిపిఎం బృందం డిమాండ్ చేసింది. ఈ మేరకు మంగళవారం మెడికల్ కాలేజ్‌లో జరిగిన పనుల గురించి స్వయంగా పరిశీలించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రైవేట్ రంగాల్లో మెడికల్ కాలేజీలను పిపిపి పద్ధతిలో నిర్మాణం చేయాలని కూటమీ ప్రభుత్వం నిర్ణయించడం దారుణమని పేదలు, మధ్య తరగతి ప్రజలు మెడికల్ విద్యకు దూరం అవుతారని చెప్పారు. 2 రోజుల కిందట కూటమీ ప్రభుత్వం నిర్ణయం దాదాపుగా వెల్లడించింది అని చెప్పారు. ఇప్పటికీ కార్పొరేట్ రంగంలో విద్య నడుస్తోందని కనీసం పేదలు ఆ సంస్థల గుమ్మాలు కూడా తొక్కే అవకాశం ఉండదని చెప్పారు. 30 నెలలులో పూర్తి చేయవలసిన దగ్గులూరు మెడికల్ కాలేజీ నిర్మాణం ఏడిది పాటు వైసిపి ప్రభుత్వం బాగా చేసిందని,అయితే తరువాత అధికారం చేపట్టిన కూటమీ ప్రభుత్వం ఒక పైసా కూడా ఖర్చు చేయలేదని అన్నారు.ఈ బృందంలో జిల్లా సిపిఎం ప్రధాన కార్యదర్శి జెఎన్వి గోపాలన్, పాలకొల్లు మండలం కార్యదర్శి జవ్వాది శ్రీనివాస్,జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కె జయరాజు,బి జార్జి,కె క్రాంతి కుమార్, సభ్యులు గొల్ల ఏడుకొండలు,టి శ్రీనివాస్, వీరభద్రం, శంకర్ మాణిక్యం ఉన్నారు.

# అన్నదానం మహాదానం

**– ఆర్టీసీ జోనల్ చైర్మన్,**
**జనసేన పార్టీ ఇంచార్జీ రెడ్డి అప్పల నాయుడు**



**ఏలూరు,మేజర్‌న్యూస్ :** అన్ని దానాల్లో అన్నదానం మిన్న అని ఏపీఎస్ఆర్టీసీ విజయవాడ జోనల్ చైర్మన్,నియోజకవర్గ జనసేన ఇన్చార్జి రెడ్డి అప్పలనాయుడు అన్నారు.15 డివిజన్ మహేశ్వర కాలనీలో గణపతి నవరాత్రుల మహోత్సవ ములు అంగరంగ వైభవంగా జరిగాయి. దీనిలో భాగంగా గణేష్ ఉత్సవ కమిటీ వారు ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద మంగళవారం నిర్వహించిన అన్నదాన కార్యక్రమానికి ఏపీఎస్ ఆర్టీసీ విజయవాడ జోనల్ చైర్మన్ రెడ్డి అప్పల నాయుడు ముఖ్య అతిథిగా హాజరై అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా రెడ్డి అప్పలనాయుడు మాట్లాడుతూ వినాయక చవితి వేడుకలను పురస్కరించుకొని మంగళవారం వందలాదిమందికి అన్న ప్రసాద వితరణ చేశారు.ఈ కార్యక్రమంలో ఏలూరు నియోజకవర్గ జనసేన నగర అధ్యక్షులు వీరంకి పండు,జనసేన నాయకులు రెడ్డి గౌరీ శంకర్,గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు గంచీరి రాజా,వసంత అశోక్, జి.యేసురాజు, నిడిగట్టు నాగరాజు, నక్క వరప్రసాద్, పి.శివ,నాగ శ్రీనివాస్, సాయి, గుడివాడ సతీష్, బెజవాడ ప్రవీణ్, స్థానిక నాయకులు ఈపిజర్ల మణిరాజ్, ఈపిజర్ల కాశీ తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదావశాత్తు కాలువలో పడి వ్యక్తి మృతి



ఏలూరు రూరల్,మేజర్ న్యూస్ : స్థానిక గ్రీన్ సిటీ కి చెందిన కోట్ల ప్రసాద్ (48) అనే వ్యక్తి ప్రమాదావశాత్తు కాలువలో పడి మరణించాడు. ఇతనికి వివాహం కాలేదు. మద్యం అధికంగా సేవించడం వల్ల మంగళవారం పడమర లాకుల వద్దకు వెళ్ళి అతను కాలువలో పడిపోయాడు. నీటి ప్రవాహానికి అతని మృతదేహం కొట్టుకుపోయి కొత్తూరు జూట్ మిల్ సమీపంలో లభించింది. స్థానికులు ఇచ్చిన సమాచారంతో ఏలూరు రూరల్ పోలీసులు సహకారంతో స్థానికులు మృతదేహాన్ని వెలికి తీశారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# శక్తి దళం సభ్యుల గస్తీ చర్యలు

**– చట్టాలపై అవగాహన కల్పించిన మహిళా పోలీసులు**



**ఏలూరు,మేజర్ న్యూస్ :** జిల్లా ఎస్పీ కె ప్రతాప్ శివ కిషోర్ ఆదేశాలపై ఏలూరు జిల్లా శక్తి టీం సభ్యులు సెంట్ ఆన్ కాలేజీ,కొత్త బస్ స్టాండ్ ,సెంట్ థెరిసా కాలేజ్‌లలో ప్రాంతాలలో మహిళా పోలీస్ స్టేషన్ ఎస్సై నాగమణి శక్తి టీం సభ్యులు. మహిళలపై జరిగే నివారణకు డ్రోన్ ద్వారా,మోటార్ సైకిల్ పై గస్తీ నిర్వహించారు. బాలికల భద్రతను ప్రథమ ప్రాధాన్యంగా తీసుకుంటూ జిల్లా వ్యాప్తంగా స్కూళ్లు,కళాశాలల వద్ద ఆకతాయిలు వేధింపులకు పాల్పడకుండా నివారించేందుకు శక్తి టీం సభ్యులు ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. డ్రోన్ కెమెరాల సహాయంతో పాఠశాలలు, కళాశాలలు పరిసరాల్లో గస్తీ నిర్వహిస్తూ, అనుమా నాస్పదంగా తిరిగే వ్యక్తులపై పర్యవేక్షణ కొనసాగించారు. బాలికలకు 'గుడ్ టచ్ –బ్యాడ్ టచ్' అనే ముఖ్యమైన మహిళా చట్టాలపై అవగాహన కల్పిస్తూ,వారి హక్కులపై, రక్షణ మార్గాలపై వివరించారు. ఏవైనా వేధింపులు జరిగిన సందర్భంలో డయల్ 112,181 కు లేదా శక్తి టోల్ ఫ్రీ నెంబర్ 7993485111కు కాల్ చేయాలని తెలియజేశారు.ఈ కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా శక్తి దళం సభ్యులు గస్తీలు నిర్వహిస్తూ మహిళా చట్టాలను గురించి బాలికుల రక్షణ కొరకు తగిన చర్యలు తీసుకుంటున్నట్లుగా తెలిపారు.

# స్వచ్ఛత పక్వాడా కార్యక్రమం



**పాలకొల్లు , మేజర్ న్యూస్:** పట్టణ పరిధిలో గల జి వి ఎస్ వి ఆర్ ఎం మున్సిపల్ మోడల్ ప్రైమరీ స్కూల్ నందు ప్రభుత్వ ఆదేశాలను అనుసరించి షెడ్యూల్ ప్రకారం మంగళవారం విద్యార్థులతో స్వచ్ఛత శపథం చేయించారు.పాఠశాల ఆవరణలో ఉన్న చెత్త మొక్కలు తొలగించి .పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలనీ విద్యార్థులకు సూచించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు భవానీ ప్రసాద్ రాయపూడి విద్యార్థులు ఉద్దేశించి మాట్లాడుతూ ఓజోన్ పొర ఆవశ్యకతను గురించి వివరిస్తూ ఈ పొర భూమిని సూర్యుడి నుండి వచ్చే అతినీల లోహిత రేడియేషన్ నుంచి రక్షిస్తుందని వివరించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు. నందిని. లీలా కొబ్బరి పాల్గొన్నారు.

# ఆరోగ్యశ్రీ పథకం కొనసాగించాలి : వైసిపి నేత జోగాడ



**పాలకొల్లు, మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వం బకాయిలు తీర్చని కారణంగా నెట్వర్క్ ఆసుపత్రుల నిర్ణయంతో ఆరోగ్యశ్రీ వైద్య సేవలను నిలిపి వేయడం సబబు కాదని వైఎస్ఆర్సిపి జిల్లా ఉపాధ్యక్షులు జో గాడ ఉమామహేశ్వరరావు అన్నారు,పేద ప్రజలకు ఆరోగ్యశ్రీ పథకం ఎంతో మేలు చేసే ఈ పథకం గత వైయస్సార్ కాంగ్రెసు పార్టీ అధికారంలో ఉండగా ఏ నాడూ ఆరోగ్య శ్రీ సేవలు ఆగలేదని,కూటమి ప్రభుత్వం నెట్వర్క్ ఆసుపత్రి లకు రెండు వేల కోట్లు బకాయిలు చెల్లించకపోవడం దారుణం. చూస్తుంటే ఈ ఆరోగ్యశ్రీ పథకం విషయంలో పేద ప్రజలకు ఉచిత వైద్యం లేకుండా చేయాలనే ఆలోచనలతోనే చంద్రబాబు ఈ నెట్వర్క్ ఆసుపత్రి లకు బకాయిలు చెల్లించలేదని, చంద్రబాబు నాయకత్వంలో ఈ కూటమి ప్రభుత్వం అదికారంలోకి వచ్చి 15 నెలలోనే రెండు లక్షలు కోట్లు అప్పులు చేసారు. రాష్ట్రంలో ఇంతవరకు ఏ అభివృద్ధి కనిపించడం లేదు.మరి రెండు వేల కోట్లు నెట్వర్క్ ఆసుపత్రిలకు బకాయిలు తీర్చి ఆరోగ్య శ్రీ పథకం ద్వారా పేద ప్రజల ప్రాణాలను కాపాడవలసిన బాధ్యత ప్రభుత్వాలపై లేదా అని హెచ్చరించారు.

**ఒరిజినల్ పాస్‌పోర్ట్ పోయినది**

**నేతల సుజాత** W/o. క్రీస్తు రాజు, డోర్‌నెం: 15-2, భోగాపురం,గుండుగొలను గ్రామం, భీమడోలు మండలం, ఏలూరు జిల్లా,పిన్ 534 427, అను నా యొక్క ఒరిజినల్ పాస్‌పోర్ట్ నెం. **T3497423** రు గల (పాస్‌పోర్టు వ్యాలిడీటి 31.07.2029) పాస్‌పోర్టును ది.02.09.2025 వ తేదిన జిరాక్స్ తీయుంచు నిమిత్తం ఒక బ్యాగ్ లో పెట్టుకుని మా ఇంటి వద్ద నుండి భీమడోలు సెంటర్ లో గల జిరాక్స్ షాపునకు ఆటోలో వెళ్ళుచుండగా మార్గమధ్యలో సదరు నా యొక్క ఒరిజినల్ పాస్‌పోర్ట్ బ్యాగ్ తో సహా జారి పడిపోయినది. ఎంత వెతికినను దొరకలేదు. కావున ఎవరికైననూ దొరికిన ఎడల పై అడ్రస్సుకు గాని క్రింది సెల్ నెంబర్లు గాని తెలియజేయగలరు.

**సెల్ : 9391265558,73375 65112**

# విశ్వకర్మ యజ్ఞం సందర్భంగా ఊరూరా ఆధ్యాత్మిక కార్యక్రమాలు

**– కరపత్రం ఆవిష్కరించిన బీజేపీ రాష్ట్ర నేత గారపాటి, జపసేన నేత అప్పల నాయుడు**



**ఏలూరు,మేజర్‌న్యూస్:** విశ్వ సృష్టి కర్త విరాట్ విశ్వకర్మ భగవానుని యజ్ఞ మహోత్సవాలు పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్ విశ్వబ్రాహ్మణ ధర్మ పీఠం ప్రచురించిన సృష్టి క్రమాన్ని వేదప్రామాణికంగా వివరించే కరపత్రాన్ని తపన ఫౌండేషన్ చైర్మన్,బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు గారపాటి సీతా రామాంజనేయులు తపన చౌదరి, ఏపీఎస్ ఆర్టీసీ విజయవాడ జోనల్ చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు ఏలూరులోని పడమరవీధిలో విశ్వకర్మ దేవాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గారపాటి చౌదరి మాట్లాడుతూ దేశప్రధాని నరేంద్ర మోడి జన్మదినోత్సవం, విశ్వకర్మ యజ్ఞ మహోత్సవం ఈ నెల 17 నే రావడంతో దేశవ్యాప్తంగా పెద్దయెత్తున ఉత్సవాలు చేస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలో అమరావతి రాజధాని భూమిపూజ చేశిన ఉద్ధండరాయనిపాలెంలో బిజెపి పెద్ద యెత్తున విశ్వకర్మ మహోత్సవాలు నిర్వహిస్తోందని తెలిపారు. ధర్మపీఠం ప్రధాన సంచాలకులు అప్పలభక్తుల శివకేశవ రావు (శివశ్రీ) మాట్లాడుతూ ఏలూరు నగరంలోను వీరబ్రహ్మేంద్రస్వామి వారి ఆలయం వద్ద ఆలయ కమిటి,ఉత్సవ కమిటిల ఆధ్వర్యంలో 108 కలశాలతో శోభాయాత్ర నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అలాగే వైఎంహెచ్ హాలులో శ్రీ విశ్వబ్రాహ్మణ సంక్షేమ సంఘం ఆద్వర్యంలో ప్రత్యేకంగా తయారు చేసిన రథంపై ఊరేగించనున్నట్లు తెలిపారు.ఆర్టిసి విజయవాడ జోనల్ చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు మాట్లాడుతు ప్రధాని విశ్వకర్మయోజన పథకాన్ని అమలు చేయడం ఈ సామాజిక వర్గం పట్ల వారికున్న ప్రత్యేక అభిమానానికి నిదర్శనమని అన్నారు. ఈకార్యక్రమంలో బ్రహ్మంగారి ఆలయ కమిటి చైర్మన్ దాకోజు పార్వతి ప్రసాద్,కార్యదర్శి ముశినాడ శేఖర్, విశ్వబ్రాహ్మణ ఉద్యోగ వ్యాపారస్థుల సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి లంకలపల్లి జగదీష్, విశ్వకర్మ సేవా ట్రస్ట్ చైర్మన్ కొత్తల శివకుమార్, ప్రముఖ సిద్ధాంతి గొల్లపల్లి కామేశ్వరరావు, కోడూరి రామకృష్ణ, విశ్వబ్రాహ్మణ ప్రముఖులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# తాడేపల్లిగూడెంలో చెరువులను తలపిస్తున్న రహదారులు





**తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్ :** తాడేపల్లిగూడెంలో మంగళవారం ఉదయం అర్ధగంట పాటు కురిసిన కుంభవృష్టికి రహదారులు చెరువులగా తలపిస్తున్నాయి. 9వ వార్డులోని అధిక ప్రాంతాలు రహదారులన్నీ మోకాళ్ళలోతు నీళ్లల్లో మునిగిపోయాయి.సహజంగా ఈప్రాంతంలో కొద్దిపాటి వర్షానికి రహదారులు నీట మునుగు తాయి. కానీ ఒక్కసారిగా కురిసిన కొంభవిస్తూ వల్ల మురుగునీరు వెళ్లే మార్గం సరిగా లేకపోవడం, 12వ వార్డులోని చెరువు గుర్రపు డెక్కతో నిండి ఉండడం మురుగునీటి ప్రవాహానికి కొంత అడ్డంకుగా ఏర్పడింది. గడిచిన కొంతకాలంగా పారిశుద్ధ్య కార్మికులు రహదారులను మురుగునీరు ప్రవహించే కాలువలను శుభ్రం చేస్తున్నప్పటికిని ఒక్కసారిగా కురిసిన వర్షం బయటికి వెళ్లే మార్గం లేక రహదారులపై నిలిచిపోయింది.

# సమర్థతతోనే ప్రభుత్వ ఉద్యోగాలు : మోసపూరిత మాటలు నమ్మొద్దు

**– ఏలూరు టూ టౌన్ ఇన్స్పెక్టర్ అశోక్ కుమార్**

**ఏలూరు,మేజర్ న్యూస్ :** వైద్య ఆరోగ్య శాఖ ,ప్రభుత్వ ఉద్యోగాల కోసం సమర్థత పొందడానికి కేవలం పోటీ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించ వలసినది మాత్రమే అని, డబ్బులుతో రికమండేషన్ ద్వారా కాదు అని ఏలూరు టూ టౌన్ ఇన్స్పెక్టర్ అశోక్ కుమార్ స్పష్టంగా తెలిపారు. ప్రభుత్వ అధికారులు లేదా రాజకీయ ప్రముఖుల ద్వారా ఉద్యోగ అవకాశాలను కల్పిస్తామని చెప్పే మాయగాళ్ళు నుండి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని,ఇలా మోసపూరిత వాదనలు వినిపించినట్లయితే నమ్మకం పెట్టకూడదని అన్నారు.

ఏవైనా అనుమానాస్పద కాల్స్, మెసేజ్‌లు, సోషల్ మీడియా ద్వారా వచ్చిన సమాచారాలు లేదా ఉద్యోగ అవకాశాల ప్రలోభనాలను గమనించినట్లయితే వెంటనే దగ్గరలో ఉన్న పోలీస్ స్టేషన్ లేదా డయల్ 112 కు సమాచారం అందించాలని సూచించారు. పోలీస్ విభాగం వెంటనే చర్యలు తీసుకుని, సహాయ సహకారం అందజేస్తుంది.ప్రజల సహకారం ఈ మోసపూరిత సైబర్ నేరాలను నియంత్రించడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది అని 2 టౌన్ ఇన్స్పెక్టర్ తెలిపారు.

# ఆక్వా జోన్ సర్వే యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి

**– అధికారులకు జేసి టి.రాహుల్ కుమార్ రెడ్డి ఆదేశం**



**భీమవరం,మేజర్‌న్యూస్ :** భీమవరం కలెక్టరేట్‌లోని ఛాంబర్ నందు జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి మంగళవారం ఆక్వా జూన్ సర్వేపై జిల్లాలోని మత్స్యశాఖ అధికారులతో సమీక్షించారు. జిల్లా జాయింట్ కలెక్టర్‌కు మత్స్యశాఖ అధికారులు వివరిస్తూ ఆక్వా జోన్ పరిధిలోనికి తీసుకు రావడానికి భీమవరం,ఆకివీడు మండలాల నివేదికలు అందాల్సి ఉందని, మిగతా అన్ని మండలాల్లో సర్వేను పూర్తి చేసి నివేదికలను అందజేయడం జరిగిందన్నారు.అలాగేజిల్లాలో 1,32,562. 72 ఎకరాల విస్తీర్ణంలో ఆక్వాసాగు జరుగుచున్నదని, వీటిలో 1,04,792.5 ఎకరాలు మాత్రమే ఆక్వాజోన్‌పరిధిలో ఉన్నాయని తెలిపారు. మిగిలిన వాటిలో 27,770 ఎకరాలలో ఆక్వా జోన్ సర్వే పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. వర్షం ముంపు, తక్కువ సారం కలిగిన వ్యవసాయ భూములు, ఆక్వా చెరువులు చుట్టూ వున్న భూములు ఆక్వా సాగు అనుకూలంగామరో 6,540 ఏకరాలను సర్వేలో గుర్తించడం జరిగిందని తెలిపారు.ఈ సందర్భంగా జిల్లాజాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ మత్స్యశాఖ అధికారులు నిబంధనలు మేరకే ఆక్వా జోన్ సర్వే పూర్తి చేయాలని ఆదేశించారు.ఆక్వా సాగు రైతులు ప్రభుత్వ నిబంధనల మేరకే సాగు చేయాలని తెలిపారు. జిల్లాలో 1,32,563 ఎకరాలకు గాను ఇప్పటి వరకు 50,449 ఎకరాలు మాత్రమే అప్సదా నందు లైసెన్స్ పొంది ఉన్నారని తెలిపారు. మిగిలిన సుమారు 80 వేల ఎకరాల విస్తీర్ణంలోని చెరువులను కూడా ఒక నెల లోపుగా సమీప సచివాలయంలో గల విలేజ్ ఫిషరీస్ అసిస్టెంట్ ద్వారా % వఫ్– ంఖుఝితీ షవఎంత్వ% నందు నమోదు చేయించాలని అధికారులను ఆదేశించారు. రైతులు అప్సద నందు నమోదు ప్రకియను పూర్తి చేసుకోవాలని,లేని ఎడల ప్రభుత్వ పథకాలు రావని, అలాగే విద్యుత్ సబ్సిడీ కూడా వర్తించదని స్పష్టం చేశారు.కావున లైసెన్స్ లేని వారు వెంటనే దరఖాస్తు చేసుకొని లైసెన్స్ పొందాలని తెలిపారు.ఈ సమావేశంలో గణపవరం, నరసాపురం, భీమవరం –1,2 మత్స్య శాఖ సహాయ సంచాలకులు ఆర్‌విఎస్‌ప్రసాద్,ఎల్‌ఎల్‌ఎన్‌రాజు, సిహెచ్ రాంబాబు, ఎన్ వెంకటేశ్వరరావు, ఫిషరీస్ డెవలప్మెంట్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## నత్రజని ఎరువులు ఎక్కువైనప్పుడు వరిలో పొడతెగులు

**– మండల వ్యవసాయ అధికారిణి భవాని**



**ఆగిరిపల్లి,మేజర్ న్యూస్:** గాలిలో తేమశాతం 90 శాతం, మబ్బులతో కూడిన వర్షం పరిస్థితులులో నత్రజని ఎరువులు ఎక్కువైనప్పుడు వరి పంటలో పొడతెగులు ఆశించే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని మండల వ్యవసాయ అధికారిణి జె.భవాని తెలిపారు.మండలము కొత్త ఈదర, బొద్దనపల్లి గ్రామా లలో మంగళవారం పొలం పిలుస్తోంది పాల్గొన్న ఏ వో భవాని మాట్లాడుతూ వరి పైరు దుబ్బు చేసే దశలో ఉన్నందున రైతులం దరూ పురుగులు,తెగుళ్లతో అప్రమత్తంగా ఉండాలని, ఈ తెగులు ఆశించిన వరి పైరులో దుబ్బు చేసే దశ నుండి కాండము, ఆకులపై మచ్చలు పెద్దవై పాము పొడ మచ్చలుగా ఏర్పడతా యని, మొక్కలు,పైరు పూర్తిగా ఎండిపోతుందని అన్నారు. మండలములో యూరియా ప్రాథమిక సహకార సంఘాలలో 12. 190 మెట్రిక్ టన్నులు, రిటైల్ డీలర్ల వద్ద 18.675 మెట్రిక్ టన్నులు మొత్తం కలిపి 30.865 మెట్రిక్ టన్నులు ఉన్నట్లు, యూరియా గురించి రైతులెవ్వరూ ఆందోళన చెందవద్దని పేర్కొన్నారు. ఈ సందర్భంగా శోభనాపురం ప్రాథమిక వ్యవ సాయ సహకార సంఘములో యూరియా పంపిణీని పరిశీలి ంచారు.ఈ కార్యక్రమములో శోభనాపురం పిఏసిఎస్ చైర్మన్ నల జాల హరిబాబు,పిఏసిఎస్ కార్యదర్శి, కొత్తఈదర,బొద్దనపల్లి గ్రామ వ్యవసాయ సహాయకులు,గ్రామ రైతులు పాల్గొన్నారు.

## యూరియా కావాలంటే వేలిముద్ర తప్పనిసరి

**– జిల్లా వ్యవసాయ అధికారి హబిబ్ బాషా**



**జీలుగుమిల్లి,మేజర్ న్యూస్ :** యూరియా ఇతర ఎరువులు పొందాలంటే రైతులు తప్పనిసరిగా వేలి ముద్ర వేయాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి హబీబ్ భాష పేర్కొన్నారు. మంగళవారం జిల్లా వ్యవసాయ శాఖ అధికారి హబీబ్ భాషా, ఏడీఏ కేఆర్ పురం పీజీ బుజ్జి బాబు, జీలుగుమిల్లి వ్యవసాయ అధికారి కె. గంగాధరం తో కలిసి దర్భగూడెం, జీలుగుమిల్లి సొసైటీ, కామయ్యపాలెం డిసిఎంఎస్ కార్యాలయాలలో యూరియా నిల్వలను పరిశీలి ంచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్యాలయం గోడౌన్ వద్ద స్టాక్ బోర్డులు వాటి యొక్క బస్తా ఖరీదు కూడా పెట్టాలని తెలిపారు. స్టాక్ బుక్కు ఎప్పటికప్పుడు అప్డేట్ చేసుకొని ఈపాస్‌లో రైతును వేలిముద్ర వేసిన తర్వాతే స్టాక్ ఇవ్వాలని ఆదేశించారు.

## ఓజోన్ పొరను కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత



**నూజివీడు,మేజర్ న్యూస్ :** నూజివీడు మండలం మద్దాయి కుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు ప్రపంచ ఓజోన్ దినోత్సవం ప్రధాన ఉపాధ్యాయులు దారపురెడ్డి భాస్కర రావు అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులు ఓజోన్ సాంకేతిక నామమైన 3 రూపంలో విద్యా ర్థులకు అవగాహన కల్పించారు.1994 సంవత్సరం నుంచి ఐక్యరాజ్యసమితి సాధారణ అసెంబ్లీలో ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 16వ తేదీన ఓజోన్ పరిరక్షణ దినోత్సవంగా జరుపుకో వాలని నిర్ణయించింది.సింగిల్ యూస్ ప్లాస్టిక్‌ని మానివేయాలని, కాలుష్య కారకాలను తగ్గించాలని, అధిక శాతం మంది ఎయిర్ కండిషనర్లు,ఫ్రిజ్ల నుంచి వెలువడే క్లోరోఫ్లోరో కార్బన్ వల్ల దెబ్బతింటుందని విద్యార్థులకు సూచించారు.

# డిపిఆర్ఓ రామచంద్రరావుకు సమాచార శాఖచే సత్కారం

**– అంకితభావంతో పనిచేసే అధికారులకు ఎప్పుడూ గుర్తింపు**



**ఏలూరు,మేజర్ న్యూస్ :** అంకితభావంతో పనిచేసే అధికారులకు ఎప్పుడూ గుర్తింపు ఉంటుందని జిల్లా సమాచార పౌర సంబంధాధికారి యు. సురేంద్రనాథ్ అన్నారు.సమాచార శాఖలో జిల్లా పౌర సంబంధాధికారిగా పనిచేస్తూ పదోన్నతిపై అసిస్టెంట్ డైరెక్టర్ గా రాజమండ్రికి బదిలీ ఐన ఆర్.వి.ఎస్. రామచంద్రరావు కు స్థానిక డిపిఆర్ఓ కార్యాలయంలో సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సురేంద్రనాథ్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామచంద్రరావు జిల్లా పౌర సంబంధాధికారి కార్యాలయంలో ఏపిఆర్ఓ, డివిజనల్ పౌర సంబంధాధికారిగా, జిల్లా పౌరసంబంధాధికారిగా పనిచేశారన్నారు.విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేసి జిల్లా కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లు వంటి ఉన్నతాధికారుల మన్ననలు పొందారన్నారు. ఎన్నికలు, పుష్కరాలు, ప్రకృతి వైపరీత్యాల సమయంలో ఉత్తమ సేవలందించారన్నారు.

అధికారులు, మీడియా ప్రతినిధులతో మంచి సమన్వయంతో ప్రభుత్వ సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలలోనికి తీసుకువెళ్లారన్నారు. డివిజినల్ పౌరసంబంధాధికారి సిహెచ్.దుర్గా ప్రసాద్, ఏ .వి.సూపెర్వైజర్ సిహెచ్. శ్రీనివాస్ నెహ్రు, కార్యాలయ సిబ్బంది లక్ష్మి, సౌరి ప్రసాద్, టి.బాబురావు, పి.సాగర్, రత్నం, రేష్మ, ఎన్ .ఎస్. ప్రభాకర్, ఎస్. గంగాధర్, సంధ్య, రామారావు, విశ్రాంత ఉద్యోగులు బి.లక్ష్మి నారాయణ, జి.వెంకటేశ్వరరావు, ప్రభృతులు రామచంద్రరావు చేసినసేవలను కొనియా డారు. అనంతరం రామచంద్రరావును కార్యాలయసిబ్బంది పూలమాల, దుశ్శాలువా, మెమెంటోతో ఘనంగా సత్కరించారు.

## కొప్పర్రులో ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం



**నర్సాపురం రూరల్,మేజర్ న్యూస్:** మండలంలోని కొప్పరు గ్రామం పెంతెకోస్తూ పరిశుద్ధత సంఘంలో దేశీయ వైద్య సంఘం జిల్లా అధ్యక్షులు డాక్టర్ బాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచ్ నల్లి వరలక్ష్మి,ఎంపీటీసీ పత్తి లక్ష్మీ సంపూర్ణ, ఉప సర్పంచ్ అందే కవి కుమార్ లు ఈ శిబిరాన్ని ప్రారంభించారు. వైద్యశ్రీ ఆర్ ప్రసాద్ రాజు వందమందికి వైద్య పరీక్షలు చేసి ములగాకు లో ఉన్న ఔషధముల గురించి వివరించారు. ఈనెల 23వ తారీఖున ఆయుర్వేద దినోత్సవ సందర్భంగా గ్రామాల్లో వైద్య శిబిరం నిర్వహించి ప్రజలలో అవగాహన కల్పిస్తున్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు ఎం వివి సత్యనారాయణ, చర్చి పాస్టర్ వై ప్రవీణ్ కుమార్, సంఘ పెద్దలు కే నరసింహమూర్తి, కే శేష రావు, ఎన్ బుజ్జి,వై కృష్ణ,సాల్మన్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర మంత్రిని కలిసిన 'దేశం' ఇన్చార్జి రామరాజు



**భీమవరం, నరసాపురం, మేజర్ న్యూస్ :** కేంద్ర భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి, నరసాపురం పార్లమెంట్ సభ్యులు భూపతిరాజు శ్రీనివాస్ వర్మని నరసాపురం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పొత్తూరి రామరాజు మర్యాదపూర్వకంగా కలిశారు. మంగళవారం భీమవరంలోని ఆయన నివాసానికి వెళ్లి పుష్పగుచ్చం అందజేశారు. ఈ సందర్భంగా నర్సాపురం నియోజకవర్గంలోని అనేక సమస్యలను రామరాజు మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ఎన్నో ఏళ్లుగా పెండింగ్లో ఉన్న కీలకమైన పనులు చేపట్టేందుకు సహకారం అందించాలని ఆయన కోరారు. రామరాజు వెంట జక్కం కాశీ తదితరులు ఉన్నారు.

## పిఎం ఆవాస యోజన కరపత్రాలు విడుదల చేసిన కమిషనర్



**తాడేపల్లిగూడెం,మేజర్ న్యూస్ :** ప్రధానమంత్రి ఆవాసయోజన 2.0 అంగీకార్ 2025 కరపత్రాలు విడుదల కార్యక్రమం భాగంగా కమిషనర్ వారి చాంబర్ నందు సంబందిత శేఖాధికార్లతో కరపత్రాలు పంపిణీ చేశారు. కమిషనర్ మాట్లాడుతూ ఈ కార్యక్రమము ముఖ్య ఉద్దేశము పట్టణ ప్రాంతంలో అర్హులైన వారికి పక్కా గృహాలు మంజూరు చేయుటకు, పర్యావరణ గురించి ప్రజలలో అవగాహన, సబ్సిడీ లోన్ స్కీమ్, పీఎం ఏవై-యు 2.0, గృహ లోన్ మేళా, సంబందిత ప్రజా ఉపయోగాలు అంగీకార్ 2025 ప్రచార పత్రాల ద్వారా తెలియజేయవల్సినదిగా తెలిపియున్నారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ యమ్. యేసుబాబు, అసిస్టెంట్ సిటీ ప్లానర్ జి. సీతారాం, మేనేజర్ యమ్. రవి సుధాకర్, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ వి. జగదీశ్వర రావు, మున్సిపల్ ఇంజనీర్ వై.వి. రమణ, మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్.యన్. రాజు టిడ్కో డిఇ, తిట్కో సిటీసీసీ, మెప్మా సిబ్బంది తదితరులు హాజరు అయినారు.

# జోసెఫ్ దంత కళాశాలలో లయన్స్ నూతన కార్యవర్గం ప్రమాణం



**ఏలూరు,మేజర్ న్యూస్:**సెయింట్ జోసెఫ్ దంత కళాశాల యందు లయన్స్ క్లబ్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కళాశాల యందు నూతన కార్యవర్గంతో ప్రమాణ స్వీకారం చేయించారు ఈ కార్యక్రమానికి లయన్స్ క్లబ్ గవర్నర్ ఎన్ వి ఎస్ పాపారావు నాయుడు పాల్గొన్నారు. నూతన కార్యవర్గంతో సిహెచ్ కృష్ణంరాజు ప్రమాణ స్వీకారం చేయించారు. ఆయన మాట్లాడుతూ ఎన్నుకున్న సేవా సామ్రాజ్యం అయినా లయనిజం ఎంత ఆదర్శనీయం అని తెలియజేశారు ఇంటర్నేషనల్ లయన్స్ నుంచి వచ్చిన సభ్యులు కాకరాల వేణుబాబు మాజీ జిల్లా గవర్నర్ సర్టిఫికెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎక్స్టెన్షన్ చైర్మన్ సిహెచ్ అవినాష్ రాజు,అనిల్ కుమార్,ఏ శేష్ కుమార్, కొమ్ముల మురళి కళాశాల సిబ్బంది క్యాంపస్ క్లబ్ మెంబర్స్ పాల్గొన్నారు ఈ కార్యక్రమం కళాశాలలో జరిగినందుకు లైన్స్ క్లబ్ అతీతులకు మెంబర్స్ అందరికీ కళాశాల కరస్పాండెంట్ ఫాదర్ జి మోజెస్ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమం మొదటిగా కళాశాల కన్జర్వేటివ్ ,ఎండోడ్డేన్టిక్స్ డిపార్ట్మెంట్ హెడ్ ఆఫ్ ది డిపార్ట్మెంట్ డాక్టర్ శ్రీనిధి ఆధ్వర్యంలో నిర్వహించారు కళాశాల లైన్స్ క్లబ్ నూతన కార్యవర్గం అధ్యక్షులు చందు శ్రీకర్ సెక్రటరీ కీర్తన ట్రెజరర్ జి రోహిత్ వీరి మొదటి సర్వీస్లో భాగంగా కళాశాలలోని పేద మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ చేశారు. కళాశాల కరస్పాండెంట్ ఫాదర్ జి మోజెస్ కళాశాల నూతన వర్గాన్ని అభినందిస్తూ అందరికీ ధన్యవాదాలు తెలిపారు.

## 21న మిస్టర్ ఆంధ్ర బాడీ బిల్డింగ్, మిస్టర్ ఆంధ్ర ఫిజిక్ మోడలింగ్ పోటీలు

**– విజేతలకు అందించే ట్రోఫీ ఆవిష్కరించిన ఎమ్మెల్యే అంజిబాబు**



**భీమవరం,మేజర్ న్యూస్ :** భీమవరంలో ఈనెల 21న న్యూ ఆంధ్ర బాడీ బిల్డర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మిస్టర్ ఆంధ్ర బాడీ బిల్డింగ్, మిస్టర్ ఆంధ్ర ఫిజిక్ మోడలింగ్ పోటీలలో గెలుపొందిన విజేతలకు అందించే ట్రోఫీను ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు ఆవిష్కరించారు. ఎమ్మెల్యే కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ బాడీ బిల్డింగ్ పోటీలోని విజేతలకు ట్రోఫీ లతోపాటు 3 మోటార్ బైక్స్ లు, టీవీలు అందించడం గొప్ప విశేషమన్నారు. అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ కాసిం, విజ్ఞాన వేదిక సేవా సంస్థ అధ్యక్షులు అల్లు శ్రీనివాస్ మాట్లాడుతూ ఈనెల 21న భీమవరంలో జరిగే ఈ పోటీలకు రాష్ట్రం నలుమూలల నుండి బాడీ బిల్డర్లు హాజరుకానున్నారు, ఈ పోటీలను ఎమ్మెల్యే రామాంజనేయులు ప్రారంభిస్తారని తెలిపారు. కార్యక్రమంలో దాసి ప్రసాద్, వబిలిశెట్టి రామకృష్ణ, కారుమూరి సత్యనారాయణ మూర్తి, బ్యాంక్ బాబీ,ఆకుల కృష్ణ,మున్న,హర్ష, జగదీష్, రిచి, ఆర్కే తదితరులు పాల్గొన్నారు.

## ప.గో.జిల్లా బధిరుల సంఘం నూతన కార్యవర్గం



**భీమవరం,మేజర్ న్యూస్ :** బధిరుల సంఘం జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక ఏలూరులో ఆదివారం జరిగిందని జిల్లా వైస్ ప్రెసిడెంట్ గని శెట్టి శివ సత్య శ్రీనివాస్ తెలిపారు. మంగళ వారం ఆయన మీడియాతో మాట్లాడుతూ గతంలో ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాకు ఒకటే సంఘం ఉండేదని అయితే ప్రస్తుతం ఏ జిల్లా కా జిల్లా కార్యవర్గం ఎన్నిక జరిగిందన్నారు పశ్చిమగోదావరి జిల్లా అధ్యక్షుడిగా ఆర్.ఉమా మహేష్, ఉపాధ్యక్షుడిగా గని శెట్టి శివ సత్య శ్రీనివాస్, వి.భాను అరవింద్, మహిళా ఉపాధ్యక్షులుగా ఎన్.జన్ని , జనరల్ సెక్రెటరీగా టి.రాము,జాయింట్ సెక్రటరీగా, కే వరప్రసాద్, ట్రెజరర్ గా,వై దుర్గ వెంకట్ అఖిల్, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్గా మరో ఆరుగురు సభ్యులను ఎన్నుకోవడం జరిగింది అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంఘ అభివృద్ధికి తమ కార్యవర్గం కృషి చేస్తుందని అలాగే ప్రభుత్వం నుండి రావాల్సిన సంక్షేపతకాలు కై పోరాడతామని అన్నారు.

## భారీ వర్షానికి వీధులు,రోడ్లు జలమయం





**పెనుమంట్ర,మేజర్ న్యూస్ :** మండలంలో మంగళవారం ఉదయం నుండి ఎడతెరిపి లేకుండా కురిసిన భారీ వర్షానికి పలు గ్రామాల్లో వీధులు, రోడ్లు పూర్తిగా జలమయం అయ్యాయి.వీధుల్లో ను,రోడ్ల పైనా పేరుకు పోయిన చెత్త వల్ల అన్ని ప్రాంతాలు మురికిగా మారడం వల్ల ప్రజలు రోగాలు పాలయ్యే పరిస్థితి పట్ల ఆందోళన వ్యక్తం అవుతోంది.

# వై యన్ కళాశాలలో ఓజోన్ పొర పరిరక్షణ దినం




నరసాపురం, మేజర్ న్యూస్: స్థానిక శ్రీ వైఎన్ కళాశాల సామాజిక సేవ విభాగం,డిపార్ట్ మెంట్ ఆఫ్ జాగ్రఫీ సంయుక్త ఆధ్వర్యంలో ప్రపంచ ఓజోన్ పొర పరిరక్షణ దినోత్సవాన్ని నిర్వహించారు. మంగళవారం జరిగిన ఈ కార్యక్రమం సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ చింతపల్లి కనకారావు మాట్లాడుతూ 1994లో యు యన్ జనరల్ అసెంబ్లీ తన ఒక తీర్మానాన్ని ఆమోదించి, ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 16ని అంతర్జాతీయ ఓజోన్ పొర పరిరక్షణ దినోత్సవంగా ప్రకటించిందని, 1987లో ఓజోన్ పొరను క్షీణింపజేసే పదార్థాలపై మాంట్రియల్ ప్రోటోకాల్ సంతకం చేసిన తేదీని స్మరించుకోవడానికి ఈ రోజును ఎంపిక చేశారని, ఓజోన్ పొర అనేది వాతావరణంలోని ఒక భాగమని అన్నారు. ఇది సూర్యుని హానికరమైన యు వి కిరణాల నుండి భూమిని రక్షించే సహజ కవచాన్ని ఏర్పరుస్తుందని వివరించారు.మొక్కలను నాటి, విద్యార్థులతో ఓజోన్ పొర పరిరక్షణ అవగాహన ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కమ్మిల రంగరావు,డీన్ డాక్టర్ గంధం శ్రీ రామకృష్ణ, రసాయన శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ ఆనంద్ కుమార్, భౌతికశాస్త్ర అధ్యాపకులు డాక్టర్ మల్లేశ్వర రావు, సామాజిక సేవ విభాగ సమన్వయకర్త భీమడోలు ప్రసాద్,ఎన్ ఎస్ఎస్ ఆఫీసర్ యాకోబ్, చామకూరి శ్రీనివాస్, గణిత శాస్త్ర అధ్యాపకురాలు కుసుమ, హిందీ గణేష్, పులపర్తి సుబ్బారావు తదితరులుపాల్గొన్నారు.

# మహిళలు ప్రత్యేక వైద్య శిబిరాలు సద్వినియోగం చేసుకోవాలి

**– డిసిహెచ్ఎస్ డా. బి.పాల్ సతీష్ కుమార్**

ఏలూరు,మేజర్ న్యూస్ : కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా కుటుంబ సంక్షేమ శాఖ ద్వారా ఈ నెల 17వ తేదీ నుండి అక్టోబరు 2వ తేదీ వరకు రెండు వారాల పాటు స్వస్త్ నారి సశక్త్ అభియాన్( ఆరోగ్య వంతమైన మహిళ– శక్తి వంత మైన కుటుంబం) అను సమగ్ర ఆరోగ్య ప్రచార ,సేవా కార్యక్రమం నిర్వహించ వలసినదిగా ఆదేశాలు జారీ చేయడం జరిగిందని జిల్లా ఆసుపత్రుల సేవల సమన్వయధికారి డా. బి.పాల్ సతీష్ కుమార్ మంగళవారం తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా మహిళల ఆరోగ్యాన్ని కాపాడి కుటుంబం బలపరిచే లక్ష్యంతో ప్రణాళికలు సిద్ధం చేయడ మైనదని, కార్యక్రమం ముఖ్య ఉద్దేశాలు మహిళల ఆరోగ్య పై అవగాహన పెంచడం జరుగుతుందన్నారు. మహిళలకు సమయానుకూల వైద్య సేవలు అందించడం, పోషకహారాన్ని ప్రోత్సహించడం, కుటుంబాలను స్వశక్తి చేయడం ఈ కార్యక్రమం లాభాలు వివరిస్తామని తెలిపారు. మహిళలు ఆరోగ్యం బలపడితే కుటుంబం మొత్తం సంతోషంగా ఉంటుందని,తల్లి ఆరోగ్యంగా ఉంటే తన పిల్లలు ఆరోగ్యంగా పెరుగుతారని మహిళా శక్తి సమాజ శక్తికి పునాది అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమ నినాదాలు తల్లి ఆరోగ్యం పిల్లలకు బలమైన భవిష్యత్,స్త్రీ శక్తి కుటుంబానికి సంతోషం అన్నారు. ఆరోగ్య అవగాహన– సమాజాభివృద్ధి ఆరోగ్య వంతమైన మహిళ శక్తివంతమైన కుటుంబానికి ఆధారం అన్నారు. ఆరోగ్య వంతమైన స్త్రీ అభివృద్ధి చెందిన సమాజానికి ఆధారం అన్నారు. కార్యక్రమానికి సంబంధించి జిల్లాలోని అన్ని గ్రామీణ మరియు పట్టణ ఆరోగ్య కేంద్రాలు, ఆరోగ్య ఉప కేంద్రాలు, ఏరియా హాస్పిటల్స్, సామాజిక ఆరోగ్య కేంద్రాలలో ఈ నెల 17 నుండి అక్టోబరు 02 వరకు ప్రత్యేక వైద్య శిబిరాలు వైద్య నిపుణులు ,పారా మెడికల్ సిబ్బంది ద్వారా నిర్వహించడం జరుగుతుందని అన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వరల్డ్ ఓజోన్ డే



ఏలూరు,మేజర్ న్యూస్ : స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం మధ్యాహ్నం కళాశాల రసాయన శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో వరల్డ్ ఓజోన్ డే సందర్భంగా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి కళాశాల రసాయన శాస్త్ర విభాగ అధ్యాపకులు కే రమేష్ అధ్యక్షత వహించి విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ ప్రపంచ ప్రాణికోటి మనుగడకు అత్యావసరమైన ఓజోన్ పొర ప్రాముఖ్యతను వివరించారు. ముఖ్యఅతిథి సర్ సి ఆర్ ఆర్ పిజి కళాశాల రసాయన శాస్త్ర ప్రొఫెసర్ డాక్టర్ జి సత్యనారాయణ మాట్లాడుతూ మానవ తప్పిదాల వల్ల ఓజోన్ పొరకు జరుగుతున్న నష్టాలు, దానివల్ల కలిగే ప్రమాదాల గురించి, ఓజోన్ పొర రక్షణకు తీసుకోవాల్సిన చర్యల గురించి విద్యార్థులకు వివరించారు. అనంతరం అధ్యాపకులు డాక్టర్ పి విజయ కుమార్ ,డాక్టర్ పిఆర్ కావ్య శ్రీ ప్రసంగించారు. కార్యక్రమంలో వివిధ విభాగాల అధ్యాపకులు వి వెంకట్రావు, డాక్టర్ ఎం రాంబాబు,ఎస్ పరమేశ,ఎం కృష్ణ చైతన్య,ఎస్ సుస్మలత,డి సుజాత ,విద్యార్థులు పాల్గొన్నారు కార్యక్రమ అనంతరం ప్రజల్లో ఓజోన్ పొర ప్రాముఖ్యతపై అవగాహన కలిగించడానికి విద్యార్థులచే ర్యాలీ నిర్వహించారు.

# అసిస్టెంట్ ప్రొఫెసర్ సందీప్ వర్మకు డాక్టరేట్





భీమవరం,మేజర్ న్యూస్ : భీమవరం ఎస్ ఆర్ కె ఆర్ ఇంజనీరింగ్ కళాశాల మెకానికల్ ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ కే సందీప్ వర్మ జైపూర్లోని నిర్వాన్ యూనివర్సిటీ నుండి డాక్టరేట్ అందుకున్నారని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.వి మురళీకృష్ణం రాజు చెప్పారు. ఈ సందర్భంగా కళాశాల యాజమాన్యం తరపున సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ సాగి రామకృష్ణ నిశాంత్ వర్మ డాక్టర్ సందీప్ వర్మను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ సందీప్ వర్మ మాట్లాడుతూ యూనివర్సిటీ ప్రొఫెసర్ డాక్టర్ కుంజి లాల్ మీనా గైడ్ గాను, ఎస్ ఆర్ కే ఆర్ ఇంజనీరింగ్ కళాశాల మెకానికల్ ఇంజనీరింగ్ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ సిహెచ్ రామభద్రిరాజు పర్యవేక్షణలో 'ఎక్స్పరిమెంటల్ అండ్ ఆప్టమైజేషన్ స్టడీస్ ఆన్ 3డి ప్రింటెడ్ పి పి ఈ టి జి-కె ఎఫ్ కాంపోజిట్స్ అనే అంశంపై తాను చేసిన పరిశోధనకు గాను నిర్వాన్ యూనివర్సిటీ మెకానికల్ ఇంజనీరింగ్ లొ తనకు డాక్టరేట్ ప్రధానం చేసిందని చెప్పారు. ఈ సందర్భంగా మెకానికల్ ఇంజనీరింగ్ హెడ్ డాక్టర్ కే సీతారామరాజు, సీనియర్ ప్రొఫెసర్ డాక్టర్ పి రామ్మూర్తి రాజు, ఐ క్యు ఏసి డీన్ డాక్టర్ ఎస్ రాజేష్,అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ సిహెచ్ రామభద్రిరాజు డాక్టర్ సందీప్ వర్మను అభినందించారు.

## విద్యుత్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

**– జెఎసి చైర్మన్ ఎన్ కృష్ణయ్య**



ఏలూరు,మేజర్ న్యూస్: రాష్ట్ర విద్యుత్ ఉద్యోగుల జేఏసీ సంఘం సర్వసభ్య సమావేశం మంగళవారం ఏలూరులోని ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా జేఏసీ చైర్మన్ ఎన్ కృష్ణయ్య మాట్లాడుతూ తమ న్యాయమైన 17 డిమాండ్లతో కూడిన జాబితాను విద్యుత్ సంస్థల యాజమాన్యానికి ఇప్పటికే అందజేసినట్లు తెలిపారు. తమ న్యాయమైన డిమాండ్లను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించకపోతే దశల వారీగా రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమం చేపడతామని అన్నారు. విద్యుత్ ఉద్యోగులకు పెన్షనర్లకు వారి కుటుంబ సభ్యులకు పూర్తి వైద్య ఖర్చులు చెల్లించాలని, జిపిఎఫ్తో కూడిన పెన్షన్ నిబంధనలను ఉద్యోగులందరికీ వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. ఎన్నో సంవత్సరాల నుండి పని చేస్తున్న కాంట్రాక్టర్ లేబర్ అవుట్సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ స్టేట్ పవర్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ కన్వీనర్ ఎంవీ రాఘవరెడ్డి, ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా విద్యుత్ ఉద్యోగులు పాల్గొన్నారు.

## స్వాస్త్ నారీ సశక్త్ పరివార్ కార్యక్రమం

కొయ్యలగూడెం రూరల్,మేజర్ న్యూస్ : మహిళా సాధికారతకు మహిళల ఆరోగ్యం ఎంతో ముఖ్యం అనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం స్వాస్త్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ అనే కార్యక్రమాన్ని చేపట్టి కుటుంబంలో మహిళల పాత్ర చాలా కీలకం, మహిళల ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబం ఆరోగ్యంగా ఉంటుందనే భావంతో మహిళల ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధతో, వారి ఆరోగ్య సమస్యలపై దృష్టి సారించి ఆరోగ్య పరీక్షలు చేసి చికిత్స అందేలా ఈ నెల 17 నుంచి అక్టోబర్ 2,వరకు గ్రామాలలోమహిళలకు వైద్యశిబిరాలు నిర్వహిస్తున్నట్లు వైద్యులు డా.వి సత్యనారాయణ, డా. తస్లిమ నస్రిన్లు తెలిపారు. ఈ శిబిరాలలో మహిళలకు రక్తపోటు, మధుమేహం, నోటి కాన్సర్, రొమ్ము కాన్సర్,గర్భశయ కాన్సర్, రక్త హీనత పరీక్షలుతో పాటు కిషోర బాలికలకు కూడా రక్తహీనత పరీక్షలు చేస్తున్నట్లు ఆరోగ్యవిస్తరణ అధికారి ఎల్ సుబ్రహ్మణ్యం తెలిపారు.

## నవజీవన్ బాల భవన్ సంస్థ ఆధ్వర్యంలో మాదక ద్రవ్యాలపై అవగాహన



ఏలూరు,మేజర్ న్యూస్ : వైయస్సార్ నగర్ నందు నవజీవన్ బాల భవన్లో ప్రాథమిక, హైస్కూల్లో, కాలేజీ లో చదివే విద్యార్థిని, విద్యార్థులకు అవగాహన సదస్సు జరిగింది. నవజీవన్ బాల భవన్ సంస్థలో సైకాలజిస్ట్ పనిచేయుచున్న అనూష పాల్గొని విద్యార్థులకు వివిధ అంశాలపై అవగాహన కల్పించారు. ఆమె మాట్లాడుతూ విద్యార్థులు అందరూ దుర అలవాట్లైన సిగరెట్టు, మందు, గంజాయి, వాటికి దూరంగా ఉండి ఆరోగ్యవంతంగా ఉండాలని, గుడ్ టచ్ బ్యాడ్ టచ్ లపైఅవగాహన కలిగి ఉండాలని,చదువులో వెనకబాటు తనం, మాదక ద్రవ్యాలకు అలవాటు పడిన వారికి ఉచితంగా వైద్య సేవలు అందిస్తామని తెలియజేశారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ స్కూల్ టీచర్స్ ఫెడరేషన్ (ఏపీ ఎస్ టి ఏ) రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు జీ.జే.ఏ. స్టీవెన్ మాట్లాడుతూ నిరుపేదలు నివసిస్తున్న వైయస్సార్ నగర్ ప్రాంతములో అనేక స్వచ్ఛంద సంస్థలు వచ్చి విద్య, వైద్యం గురించి అవగాహన కల్పించడం ఉచితసేవలు అందించడం చేస్తున్నాయని, ఆరోగ్యంగా ఉన్నప్పుడే విద్యార్థులు బాగా చదవగలుగుతారని, సంస్థల ద్వారా అందే సేవలను ఉపయోగించుకుంటూ బాగా చదువుకోవాలని పేర్కొన్నారు.పాఠశాల ఉపాధ్యాయిని కిరణ్ కుమారి టీచర్ మాట్లాడు తూ ఇన్స్టాగ్రామ్, ఫేస్బుక్లో, వాట్సాప్లు వాటికి విద్యార్థినీ విద్యార్థులు అందరూ దూరంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంస్థ ఇంచార్జ్ ఆంజనేయులు ,పనిచేయుచున్న ఉపాధ్యాయునీలు పార్వతి టీచర్, ధనలక్ష్మి టీచర్, దయావతి టీచర్ పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ వల్ల సముద్ర జలాలకు తీవ్ర నష్టం : ఫిషరీస్ శాస్త్ర వేత్త ప్రసాద్






**నరసాపురం రూరల్, మేజర్ న్యూస్** : సముద్రంలోకి చేరిన ప్లాస్టిక్ వ్యర్థాల వలన మత్స్య సంపదకు కలిగే నష్టాన్ని ప్రజలకు తెలియచేయాలనే ప్రధాన ఉద్దేశంతో ఫిషిరీస్ సరీస్ సర్వే ఆఫ్ ఇండియా శాస్త్రవేత్త జి.వి.వి. ప్రసాద్ స్థానిక మత్స్యకళాశాలలో మంగళవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రొ.టి.సుగుణ,ఓ యస్ డి ముఖ్య అతిధిగా విచ్చేసారు. విశాఖపట్నం చెందిన మెకానికల్ మెరైన్ ఇంజనీర్ సి.ధనుంజయ ఎఫ్ఎస్ఐ కి సంబంధించిన సి. ధనుంజయ్ రావు,గౌరవ అతిధిగా విచ్చేసారు. సుగుణ మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడకం వల్ల, సముద్ర జీవులకు ముప్పు వాటిల్లుతుందని అది అరికట్టడానికి మన వంతుగా ప్లాస్టిక్ వాడకం తగ్గించాలని అభిప్రాయపడ్డారు.సిడి రావు ఎఫ్ఎస్ఐ కార్యకలాపాలను విద్యార్థులకు వివరించారు. మాధవి మాట్లాడుతూ చేపల వేటకు ఉపయోగించి సముద్రంలో విడిచిపెట్టిన నిరుపయోగమైన వలలు, తాళ్ళు ఏ రకంగా సముద్ర జీవులకు విగాతం కలిగిస్తున్నాయో వివరించారు.

విశాఖపట్టణం, చెందిన శాస్త్రవేత్త జి వి ఎస్ ప్రసాద్ సముద్ర మత్స్య వనరులు, సముద్ర కాలుష్యం, నిరుపయోగమై, సముద్రంలో వదిలేసిన పడవలు,వలల వల్ల సాగర జీవులకు ఎదురవుతున్న ఇబ్బందులను విద్యార్థులకు వివరించారు.ఈ ప్రదర్శనలో భాగంగా సముద్ర జీవుల వేటలో ఉపయోగించే వివిధ రకాల వలల నమూనాలు విద్యార్థులు అవగాహన కోసం ఏర్పాటు చేశారు.

## పరివర్తన్ చెవిటి,మూగ పాఠశాలలో ఇంజనీర్స్ డే వేడుకలు



**ఏలూరు,మేజర్ న్యూస్** : స్థానిక ఏలూరు దొండపాడు నందు గల పరివర్తన్ దివ్యాంగుల పాఠశాలలో ఇంజనీర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా హౌసింగ్ పిడి జి.సత్యనారాయణ పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో మొదటగా జి.సత్యనారాయణ మోక్షగుండం విశ్వేశ్వరయ్య చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం మాట్లాడుతూ మోక్షగుండం విశ్వేశ్వరయ్య భారతదేశంలో అనేక నదులపై ఆనకట్టలు,వంతెనలుకట్టి నీటిపారుదల ,త్రాగునీరు ,జలవనరుల సద్వినియోగానికి అంతర్జాతీయంగా పేరుపొందారు. మానవ మనుగడలో ఇంజనీర్స్ పాత్ర చాలా ముఖ్యమైనదని ,ప్రతీ నిర్మాణానికి ఇంజనీర్స్ అవసరం ఉంది అన్నారు .అలాగే ఈ వేడుకలు దివ్యాంగుల మధ్య జరపడం ఆనందంగా ఉందన్నారు.అనంతరం పాఠశాల ప్రిన్సిపల్ డి.శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ బధిర విద్యార్థుల మధ్య ఈ వేడుకలు జరపడం ఆనందంగా ఉన్నదన్నారు.సంస్థకు నిత్యావసర సరుకులు అందించారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ ఆరిఎఫ్,డిఇ వివేకానంద రావు తదితరులు పాల్గొన్నారు.

## మావుళ్ళమ్మ ఆలయంలో దసరా విజయీభవ బ్రోచర్ ఆవిష్కరణ



**భీమవరం,మేజర్ న్యూస్** : మన బ.ా ం తీ య ం సంప్రదాయాలలో పండుగలు ఒక భాగమని, సంక్రాంతి దసరా, దీపావళి వంటివి ప్రజలు ఆనందంగా జరుపుకునే పండుగలని శ్రీమావుళ్ళమ్మ అమ్మవారి దేవస్థాన ఈవో బుద్ధ మహాలక్ష్మి నగేష్ అన్నారు. శ్రీవిజ్ఞానవేదిక ఆధ్వర్యంలో మంగళవారం మావుళ్ళమ్మ అమ్మవారి ఆలయంలో దసరా విజయీభావ బ్రోచర్ ను ఆవిష్కరించారు.భావితరాలకు మన పండుగల విశిష్టతను తెలియజేసే విధంగా దసరా విజయీభావ కార్యక్రమాన్ని 32 ఏళ్లుగా నిర్వహించడం అభినందనీయమన్నారు. కార్యక్రమ కన్వీనర్ చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ ఈనెల 22వ తేదీ నుంచి అక్టోబర్ 2 వ తేదీ వరకు దసరా విజయీభావ యాత్ర నిర్వహిస్తామని, 22న మావుళ్ళమ్మ ఆలయం వద్ద శోభాయాత్ర ప్రారంభమవుతుందని, అన్ని దేవాలయాల్లో ఈ కార్యక్రమాన్ని చేపడతామని అన్నారు. కార్యక్రమంలో ఆలయ ప్రధానార్చకులు మద్దిరాల మల్లిఖార్జున శర్మ, కలిగొట్ల గోపాల శర్మ, కొండ్రు శ్రీనివాస్, ఎన్ సత్యనారాయణ రాజు, భట్టిప్రోలు శ్రీనివాసరావు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన పెనుగొండ భాష్యం విద్యార్థులు





**పెనుగొండ, మేజర్ న్యూస్**: పశ్చిమగోదావరి జిల్లా అథ్లెటిక్స్ జట్ల ఎంపిక బాలుర ఉన్నత పాఠశాల తణుకు నందు అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు చింతకాయల సత్యనారాయణ , సంకు సూర్యనారాయణ అధ్యక్షతన నిర్వహించబడ్డాయని, ఎంపిక లు అండర్ 14, 16, 18, 20 బాలుర, బాలికల విభాగాల్లో జరిగాయని, ఇందు తమ పాఠశాలకు చెందిన యు.డెన్ని ప్రేమ్(9వ తరగతి) అండర్ 14 బాలురు ట్రైయాతలిన్-ఎలో జిల్లా ద్వితీయ స్థానాన్ని, ఎం.ఎస్.ఎన్.డి.డి.శివ (8వ తరగతి) అండర్ 14 బాలురు ట్రైయాతలిన్-బిలో జిల్లా ద్వితీయ స్థానాన్ని కైవసం చేసు కున్నారని,సెప్టెంబర్ 27 నుండి 29 వరకు ఏలూరులో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని ప్రిన్సిపల్ ఎన్ వి అప్పారావు తెలియజేశారు.ఈ సందర్భంగా విజేతలైన విద్యార్థులను,అందుకు సహకరించిన వ్యాయామ ఉపాధ్యాయుడిని అభినందించారు.ఈ కార్యక్రమంలో భాష్యం జోనల్ ఇన్చార్జ్ శ్రీమన్నారాయణ రెడ్డి , చాంప్స్ ఇంచార్జ్ శ్రీమతి రాణి రోజాజీ, ఉపాధ్యాయ ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు.

## చింతలపూడి పోలీసులతో దిబ్బగూడెం గ్రామస్తుల వాగ్వివాదం






**చింతలపూడి,మేజర్ న్యూస్** : మండలం పట్టాయగూడెం గ్రామం లో పది రోజుల క్రితం నాలుగు కోడిపుంజులు దొంగిలించబడ్డాయి.దొంగతనానికి పాల్పడినది భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం దిబ్బగూడెం వాస్తవ్యులుగా గుర్తించారు. మంగళవారం పోలీసులకు అందిన సమాచారం మేరకు దిబ్బగూడెం గ్రామంలో ముద్దాయిలు ఇంటి దగ్గర రెండు కోళ్లు తీసుకున్న వైనం. మిగతా రెండు కోళ్ల గురించి పోలీసులు ముద్దాయిలను ప్రశ్నించగా ముద్దాయిలు ఈ కోడిపుంజులు రెండు దంపేట దగ్గర స్థానిక ఆర్ఎమ్పి డాక్టర్ మా ఇంటిదగ్గర ఇచ్చాడు. వారం రోజులు తరువాత తీసుకుని వెళ్లాను అన్నారు. అని పోలీసు వారికి చెప్పిన వైనం.ఆ సమాచారంతో ఆర్ ఎమ్ పి డాక్టర్ ఇంటి వద్దకు వెళ్లి ఆ ఇంటి దగ్గర వున్న మహిళల సహకారంతో ఇంటిని తనిఖీ చేస్తున్న క్రమంలో పోలీసు వారిపైన తిరగపడ్డ స్థానికులు. స్థానిక పోలీసు సిబ్బందికి సమాచారం లేకుండా తనిఖీలు నిర్వహిస్తున్నారని చింతలపూడి పోలీసులు పై స్థానికులు బెదిరింపులు చర్యలకు, వాగ్వివాదానికి దిగారు.

## పిచ్చికుక్కల స్వైర విహారం : 10 మందికి గాయాలు







**తాడేపల్లిగూడెం,మేజర్న్యూస్** : తాడేపల్లిగూడెం తాళ్ల ముదునూరుపాడు 18వ వార్డులో మంగళవారం పిచ్చికుక్కల స్వైర విహారం చేశాయి. పిచ్చి కుక్కల దాడిలో పదిమంది తీవ్రంగా గాయపడ్డారు. కొంతమందికాలంగా పురపాలక సంఘం సిబ్బంది కుక్కల పెరుగుదలపై ఏ విధమైన చర్యలు తీసుకోకపోవడం తో విపరీతంగా కుక్కలు పెరిగిపోయాయి. గతంలో చర్యలు తీసుకునే ప్రయత్నం చేసిన బాలస్వామి పై జంతు ప్రేమికులు కేసు వేయడంతో ఆతర్వాత వచ్చిన ఏఒక్కరు కుక్కల పెరుగుదలను ఆపే ప్రయత్నం చేయలేకపోయారు. ఈ క్రమంలో విశ్వాసంగా ఉన్న ఆ కుక్కల పట్ల జాగ్రత్తలు తీసుకోవలసిన బాధ్యత పిల్లలతో పాటు పెద్దలకు కూడా ఉందని పలువురు సూచిస్తున్నారు.

## ఎస్.ఇల్లిందలపర్రు,జుత్తిగ లో అంగన్వాడీ కేంద్రాల ఆకస్మిక తనిఖీ – ఐసిడిఎస్ రీజనల్ జాయింట్ డైరెక్టర్ బి. సుజాత రాణి



**పెనుమంట్ర, మేజర్ న్యూస్** : చిన్నారులకి ఆహ్లాదకరంగా అంగన్వాడీ కేంద్రాలు ఉండాలని, అప్పుడే పిల్లలు కేంద్రానికి రావడానికి ఉత్సాహం చూపుతారని ఐసిడిఎస్ రీజనల్ జాయింట్ డైరెక్టర్ బి. సుజాత రాణి అన్నారు. మంగళవారం ఎస్.ఇల్లిందలపర్రు,జుత్తిగ గ్రామాల్లో ఉన్న అంగన్వాడీ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా కేంద్రాల్లో ఉన్నప్రీస్కూలు స్టాకులు, రికార్డులు, రిజిస్టర్లు, పోషణ వాటిక తదితరాలను ఆమె పరిశీలించారు. ఆరోగ్య శాఖ సూచనలు ప్రకారం ఉండాల్సినపిల్లల బరువులు,ఎత్తులు స్వయంగా పరిశీలించారు.ప్రీ స్కూల్ నమోదులు పెంచాలని,తల్లులకు అంగన్వాడి కేంద్రాలలో పిల్లలను జాయిన్ చేసేలాగా మోటివేషన్ చేయాలని,ప్రీస్కూల్ సక్రమంగా నిర్వహించాలని బరువులు ఎత్తులు సక్రమంగా తూయాలని కార్యకర్తలకు పలు సూచనలు చేశారు.ఈ తనిఖీలలో రీజనల్ జాయింట్ డైరెక్టర్ తో పాటు,స్థానిక ప్రాజెక్ట్ అధికారి అంగర కృష్ణకుమారి, సూపర్వైజర్ వి.వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# పాలకొల్లులో ఘనంగా ప్రారంభమైన యునైటెడ్ ఆసుపత్రి

**– ముఖ్య అతిథులుగా హాజరైన కేంద్ర మంత్రి వర్మ, మంత్రి రామానాయుడు**



**పాలకొల్లు, మేజర్ న్యూస్:** మండలంలో పూలపల్లి గ్రామం నందు నూతనంగా ఏర్పాటు చేసిన ఆసుపత్రులను కేంద్రమంత్రి భూపతి రాజు శ్రీనివాస్ వర్మ,రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి శ్రీనివాస వర్మ మాట్లాడుతూ వైద్యరంగంలో అత్యంత ఆధునికత చోటు చేసుకుంటుందని చెప్పారు. చైతన్య రాజు ఆధ్వర్యంలో పాలకొల్లులో మెడ్ యునైటెడ్ ఆసుపత్రి ప్రారంభించడం వైద్య రంగంలో మరో విప్లవం అని చెప్పారు. అధునాతన వైద్య సదుపాయాలతో మారుమూల ప్రాంత ప్రజలకు వైద్య సేవలను మేడ్ యునైటెడ్ ఆసుపత్రి ద్వారా అందుబాటు లోకి తెచ్చారని అభినందించారు. ప్రాణం నిలిపే అమృత ఘడియల్లో రోగికి ఆపన్న హస్తంగా నిలిచే విధంగా పాలకొల్లులో మెడ్ యునైటెడ్ ఆసుపత్రి ప్రారంభించడం గొప్ప వరమని అన్నారు. మరో ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర జల వనరుల శాఖ మాత్యులు నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ గుండె నొప్పితో ఇతరప్రాంతాలకు పరుగులు తీయవలసిన భయాన్ని మాయం చేస్తూ అధునాతన కాథలాబ్ సౌకర్యం తో పాటు బ్రెయిన్ స్ట్రోక్ లకు అడ్డుకట్ట వేసే న్యూరాలజీ సేవలు కూడా ఇప్పుడు పాలకొల్లు పరిసర ప్రాంత ప్రజలకు యునైటెడ్ హాస్పిటల్ ప్రారంభంతోఅందుబాటులోకి వచ్చేయని చెప్పారు. గతంలో తాను చేసిన విజ్ఞప్తి మేరకు చైతన్య రాజు రవికిరణ్ వర్మ పాలకొల్లులో ఈ ఆసుపత్రిని ప్రారంభించారని అన్నారు, సభాధ్యక్షులు సంస్థ చైర్మన్ చైతన్య రాజు మాట్లాడుతూ ఏ ఐ ఆధారిత పరికరాలు వ్యాధి నిరోధక ఆరోగ్య పరీక్షలు వంటి అవసరాలను మెడ్ యునైటెడ్ ఆసుపత్రితీరుస్తుందని చెప్పారు. మేనేజింగ్ డైరెక్టర్ రవికిరణ్ వర్మ మాట్లాడుతూ ప్రతి సామాన్యుడు మధ్యతరగతి ప్రజలకు తక్కువ ధరకే వైద్యం అందించడం జరుగుతుందని చెప్పారు. పాలకొల్లులోని జిన్నూరు బాబు (డిటిడిసిబాబు) స్థానిక ఆహ్వానం హోటల్ యజమాని శ్రీరామ్ తమ వద్ద పనిచేసే సిబ్బందికి ఆయు భరోసా పథకం వర్తింపజేయాలని కోరుతూ అందుకు అవసరమైన సొమ్ముతో చెక్కులను అందజేశారు, ఈ కార్యక్రమంలో అమలాపురం, ముమ్మిడివరం శాసనసభ్యులు అయితా బత్తుల ఆనందరావు,దాట్ల సుబ్బరాజు,ఎమ్మెల్సీలు పేరాబత్తుల రాజశేఖర్ ,బొర్రా గోపి మూర్తి, మాజీ ఎమ్మెల్సీలు మేక శేషుబాబు,అంగర రామ్మోహన్ రావు,మాజీ మంత్రి పీతల సుజాత,తదితర నాయకులు పాల్గొన్నారు.

# రెండోసారి కూడా కోరం లేక సమావేశం వాయిదా





**– 14 మందికి ముగ్గురు హాజరు**

**బుట్టాయిగూడెం,మేజర్ న్యూస్:** కోరం లేక మండల సర్వసభ్య సమావేశం రెండవసారి వాయిదా పడింది. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం మధ్యాహ్నం జరగవలసిన మండల సర్వసభ్య సమావేశం రెండవసారి వాయిదా పడింది. అధికారులు హాజరైనప్పటికీ మండలంలో ఉన్న 14 మంది ఎంపీటీసీలకు ముగ్గురు మాత్రమే హాజరయ్యారు. మిగిలిన వారు హాజరు కాకపోవడంతో కోరం లేనందున సమావేశాన్ని వాయిదా వేశారు. మళ్లీ ఎప్పుడు నిర్వహిస్తారనేది త్వరలోనే తెలియ జేస్తామని ఇన్‌చార్జ్ ఎంపీడీవో శ్రీనివాస్ తెలియజేశారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి జరగవలసిన మండల సర్వసభ్య సమావేశం ఈనెల రెండో తేదీన జరగవలసి ఉండగా ఎంపీటీసీలు హాజరు కాక పోవడంతో 16వ తేదికి వాయిదా వేశారు. మంగళవారం జరగవలసిన సమావేశానికి కూడ ఎంపీటీసీలు హాజరు కాకపోవడంతో రెండవసారి వాయిదా వేశారు. మళ్లీ మూడు నెలలు తర్వాత సమావేశం జరగవలసి ఉందని త్వరలో నిర్వహిస్తామా లేదా అనేది తెలియజేస్తామని అధికారులు చెబుతున్నారు.

# పవన్ కళ్యాణ్ త్యాగం మరువలేం

**– వలవల బాబ్జిని అభినందించిన రాజ్యసభ సభ్యులు పాక సత్యనారాయణ**



**తాడేపల్లిగూడెం,మేజర్ న్యూస్ :** జనసేన అధినేత పవన్ కళ్యాణ్ 2024 అసెంబ్లీ ఎన్నికల్లో పొత్తులో 50 నుంచి 60 సీట్లు పొందవలసి ఉన్న బిజెపి టిడిపి మధ్య మరింత సఖ్యతను వైసీపీలో ఓడించడమే లక్ష్యంగా కేవలం 18 సీట్లకే కుదించుకొని ఆయన చేసిన త్యాగం దేశ ప్రజలు మర్చిపోలేరని బిజెపి రాష్ట్ర క్రమశిక్షణ సంఘం సభ్యులు రాజ్యసభ సభ్యులు పాక వెంకట సత్యనారాయణ పేర్కొన్నారు. కార్మిక బోర్డు చైర్మన్ వలవల బాబ్జి అభినందన సభలో ఆయన మాట్లాడారు. మంగళవారం ఉదయం 19వ వార్డు భాగ్యలక్ష్మి పేటలో తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బిజెపి టిడిపి కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఎన్నో విమర్శలను తట్టుకొని పవన్ కళ్యాణ్ వైసీపీకి చెక్ పెట్టారని పాక పేర్కొన్నారు. నరసాపురం పార్లమెంటు సీటు పోటీకి అన్ని పార్టీలు తన పేరును సిఫార్సు చేశారని నాడు చంద్రబాబు నాయుడు పవన్ కళ్యాణ్ తో పాటు బిజెపి అధిష్టానం కూడా నరసాపురం ఎంపీ టికెట్ తనకి ఇస్తే సున్నితంగా తాను తిరస్కరించానని పేర్కొన్నారు. భీమవరంలో కేంద్రమంత్రి ఉన్న రాజ్యసభ సీటు ఒకే ఊరుకు ఒకే జిల్లాకు ఇవ్వడం బిజెపి పాలిత రాష్ట్రాలైన గుజరాత్,మధ్య ప్రదేశ్ తదితర రాష్ట్రాలలో కూడా లేదని దేశంలోనే తొలిసారి అని పాక పేర్కొన్నారు. పార్లమెంటు సమావేశాల వల్ల కార్మిక బోర్డు చైర్మన్ వలవల బాబ్జి ప్రమాణ స్వీకారానికి విజయవాడ వెళ్లలేకపోయానని అందువల్ల నేడు తాడేపల్లిగూడెం వచ్చి బాబ్జిని అభినందించడానికి వచ్చానని పేర్కొన్నారు. కూటమి ఏర్పడడానికి అధికారం రావడానికి అనేకమంది వ్యక్తులు అంటే వలవల బాబ్జి లాంటి వారు త్యాగం మరువలేమన్నారు. ఈ సందర్భంగా కార్మిక బోర్డు చైర్మన్,టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి వలవల బాబ్జి మాట్లాడుతూ క్రమశిక్షణ గల బిజెపి సైనికుడు పాక వెంకట సత్యనారాయణ కు రాజ్యసభ లభించడం అభినందనీయమన్నారు ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యదర్శి భోగిరెడ్డి ఆదిలక్ష్మి ,టిడిపి రాష్ట్ర కార్యదర్శి పోతుల అన్నవరం,టిడిపి పట్టణ అధ్యక్షుడు పట్నాల రాంపండు తెలుగు యువత నియోజకవర్గ ఇన్చార్జి గంధం సతీష్,దాసర అప్పన్న,కిలపర్తి వెంకట్రావు, గురుజి సూరిబాబు,పసల కొండ, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోట రాంబాబు, తేజ్ తెలుగు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్మిక బోర్డు చైర్మన్ ఉలవల బాబ్జిని పాక సత్కరించారు ఎంపీపాకను వలవల బాబ్జి , టీడీపీ బీజేపీ నాయకులు సత్కరించారు. అనంతరం నాచుగుంట లో జరిగిన ఆర్ఎస్ఎస్ సమావేశంలో పార్లమెంటు సభ్యులు పాక వెంకట సత్యనారాయణ పాల్గొన్నారు.

## భవానికి పాన్ ఇండియా ఎడ్యుకేషనల్ అవార్డు



**మండవల్లి/కైకలూరు, మేజర్ న్యూస్ :** మండవల్లి మండలం చిన్న అగ్రహారంకి చెందిన (లేట్)కిలాడి శ్రీనివాసరావు ,జ్యోతిల కుమార్తె కిలాడి భవాని శ్రీ చైతన్య హైస్కూల్ హిందీ టీచర్ గా పని చేస్తున్నారు, ఉపాధ్యాయ వృత్తిలో విశేష సేవలందిస్తున్న భవానికి జాతీయ అవార్డు వరించింది. టీచర్స్ డే సందర్భంగా పాన్ ఇండియా ఎడ్యుకేషనల్ అవార్డు గుంటూరులో కేనడి నేక్సస్ట్ జన్ ఇంటర్ నేషనల్ స్కూల్లో ప్రొఫెసర్స్,ఇస్రో శాస్త్రవేత్తల చే అవార్డు ప్రదానం చేయడం జరిగింది, ఆదివారానికి మరోక ప్రత్యేక ఉంది ఈ నెల 14 హిందీ దీవస్ సందర్భంగా హిందీ టీచర్‌కి హిందీ దీవస్ రోజున పాన్ ఇండియా ఎడ్యుకేషనల్ అవార్డు అందుకోవడం సంతోషంగా ఉంది భవాని పేర్కొన్నారు. ఈ అవార్డుకి 2వేల మంది నామినేషన్లు చేసుకోగా 1000 మంది మాత్రమే ఎంపికయ్యారు,అందులో భవాని ఎంపిక కావడం ప్రత్యేకత ఉంది,ఎందుకు అంటే భవాని చిన్నప్పటి నుంచి ఎవరి సహకారం లేకుండా ఎన్నో అవమానాలు ఎదుర్కొంటూ అంకిత భావనకి ప్రతిరూపం ఉత్తమ గురువు లేని, పటిష్టమైన ప్రణాళికలతో అన్ని రంగాల్లో విజయం సాధించే దిశగా విద్యార్థు లను తీర్చిదిద్దటంలో ఉత్తమ గురువుల మాత్రమే ముందుంటారని అదే కోవలో పయనిస్తున్న భవాని తన స్వయంకృషితో ఎన్నో అవార్డులు తీసుకునే స్థాయికి చేరుకుంది. భవానికి చదువు చెప్పిన గురువులు,తల్లి జ్యోతి,గ్రామ ప్రజలు,రాజకీయ నాయకులు, బంధు మిత్రులు అభినందనలు తెలియజేశారు.


## సిఆర్ఆర్ పూర్వ విద్యార్థుల సంఘానికి రూ.5లక్షలు విరాళం

**ప్రకటించిన ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్**



**ఏలూరు,మేజర్ న్యూస్ :** సిఆర్ రెడ్డి కళాశాల పూర్వ విద్యార్థుల సంఘం వార్షిక సర్వసభ్య సమావేశంలో ముఖ్యఅతిథిగా కళాశాల పూర్వ విద్యార్థి ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ పాల్గొన్నారు ఈ సందర్భంగా సంఘం సభ్యులు ఆధ్వర్యంలో కళాశాల పూర్వ విద్యార్థులైన ఎమ్మెల్యే చింతమనేని,ఐపిఎస్ అధికారి గంగాధర్‌ని సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎంతో ప్రఖ్యాతిగాంచిన సి ఆర్ఆర్ విద్యాసంస్థలో పూర్వ విద్యార్థుల సంఘాన్ని స్థాపించి అందులో 700 మంది పూర్వ విద్యార్థులు సభ్యులుగా ఉండటం,అదేవిధంగా ప్రతి యేటా సర్వసభ్య సమావేశాలు నిర్వహిస్తూ మెరిట్ విద్యార్థులకు స్కాలర్షిప్లు అందించడం ఎంతో అభినందనీయమని తెలిపారు. ఇప్పటివరకు అసోసియేషన్ రూ. 60 లక్షల రూపాయల డిపాజిట్లను సేకరించి వాటిపై వచ్చే వడ్డీలతో మెరిట్ విద్యార్థులకు స్కాలర్షిప్లు అందించడం ఎంతో అభినందనీయమని,ఈ మంచి కార్యంలో తాను సైతం భాగం అవుతూ తనవంతుగా తన ఆధ్వర్యంలోని చింతమనేని చారిటబుల్ ట్రస్ట్ తరపున 5 లక్షల రూపాయల విరాళాన్ని సిఆర్ఆర్ పూర్వ విద్యార్థుల సంఘానికి విరాళంగా అందిస్తున్నానని ఎమ్మెల్యే చింతమనేని తెలిపారు.

## ప్రజలు వాగులు దాటవద్దు : ట్రైకార్ చైర్మన్ 'బొరగం'



**బుట్టాయిగూడెం,మేజర్ న్యూస్:** వాయువ్య బంగాళా ఖాతంలో అల్పపీడనం ఏర్ప డటంతో రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు కాలు వలు ఏరులై పారుతున్నాయి. మంగళవారం ఉదయం భారీ వర్షం రావడంతో బుట్టాయి గూడెంలోని సబ్ స్టేషన్ పూర్తిగా నీట మునిగింది. కన్నాపురం వెళ్లే రహదారిలోని అల్లీ కాలువ రావడంతో వాహనాలు నిలిచిపోయాయి. రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాస్ కాలువను పరిశీలించారు. ప్రజలెవరు కాలువలు దాటవద్దని సూచించారు. కాలువ ఉధృతి తగ్గిన తర్వాత వెళ్లాలని అత్యవసరమైతే చుట్టూ తిరిగి వెళ్లాలని ఆయన కోరారు. ఆయనతోపాటు తెలుగుదేశం పార్టీ నాయకులు భీమేశ్వరరావు, మనేల్లి బాలు తదితరులు ఉన్నారు.